


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 60 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | సోమవారం 24 ఫిబ్రవరి 2025 | వెల : 2-00

# దుష్పరిపాలన నుంచి విముక్తి

- గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లోనూ దుర్వినియోగం
- గత ప్రభుత్వంలో దుర్మార్గపు పాలన..
- ఈ ప్రభుత్వంలో సుపరిపాలన
- గత ఐదేళ్లలో ఆర్థిక పతనం అంచునా రాష్ట్రం
- 8 నెలల్లో గణనీయమైన పురోగతి సాధించిన ప్రభుత్వం
- అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించిన ప్రసంగంలో గవర్నర్ అబ్దుల్ నజీర్



స్వర్ణసాగరం అమరావతి

గత ప్రభుత్వలో దుర్మార్గపు పాలన ఉంటే ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతాయుతమైన, సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో గత ఎనిమిది నెలల్లో మా ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ సోమవారం ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాటల్లోనే.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల నాయకత్వం పట్ల విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఉంచుతూ ఎన్డీయే ప్రభుత్వ సంకీర్ణం యొక్క సంపూర్ణ మద్దతును ప్రతిబింబిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు శాసనసభ ఎన్నికలలో నా ప్రభుత్వానికి అపూర్వమైన తీర్పును ఇచ్చారు. గత ప్రభుత్వంలో అన్నిరంగాల్లో జరిగిన దుర్వినియోగం వల్ల మనం ఎదుర్కొంటున్న - మిగతా3లో

## తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




స్వర్ణసాగరం హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. ఏపీ, తెలంగాణలో ఐదుగురు చొప్పున మొత్తం 10 మంది పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్‌ల పదవీకాలం ముగియనుంది. ఏపీలో పదవీకాలం ముగిసే వారిలో యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు, దువ్వారపు రామారావులు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఎన్నికల సంఘం మార్చి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 10 నామినేషన్ల ప్రక్రియ,మార్చి 11 నామినేషన్ల పరిశీలన,మార్చి 13 నామినేషన్ల ఉపసంహరణ ఉండనుంది. మార్చి 20న పోలింగ్ అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొంది.



## మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు
- ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి
- రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది.
- జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు
- 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.



## ఫైబర్‌నెట్ చైర్మన్ జీవీ రెడ్డి రాజీనామా

'బహిరంగ రచ్చ'పై సర్కారు సీరియస్, అనూహ్య మలుపు తిరిగిన వివాదం
పార్టీ సభ్యత్వానికీ గుడ్‌బై.. తక్షణం ఆమోదించిన సర్కారు
ఎండీ దినేశ్ కుమార్‌పైనా వేటు.. నాలుగు పోస్టుల నుంచి తొలగింపు
వీధికెక్కితే సహించేదిలేదని సంకేతాలు

స్వర్ణసాగరం అమరావతి

'ఫైబర్‌నెట్' వివాదం అనూహ్య మలుపు తిరిగింది. ఈ వివాదానికి కేంద్రంగా మారిన ఇద్దరూ ఒకే రోజు గంటల వ్యవధిలోనే తమ పోస్టులకు దూరమయ్యారు. ఎలాంటి సమస్యలున్నా అంతర్గతంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలే తప్ప... రోడ్డుకెక్కితే సహించబోమని సర్కారు ఒకింత కఠినమైన సంకేతాలు పంపింది. ఫైబర్‌నెట్ ఎండీ, ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన సంస్థ చైర్మన్ జీవీ రెడ్డి సోమవారం సాయంత్రం తన పదవికి, తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇకపై తాను న్యాయవాద వృత్తికి పరిమితమవుతానని, ఏ రాజకీయ పార్టీలోనూ చేరనని రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం దానిని ఆమోదిస్తూనే... - మిగతా3లో


## టీడీపీ హామీలు మోసాలుగానే మిగిలాయి

- సభలో సమయం ఇవ్వాల్సి వస్తుందనే ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ నేతలు ప్రజల కోసం పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో జగన్



స్వర్ణసాగరం అమరావతి

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని మాజీ సీఎం, వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉందని, టీడీపీ ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలిపోయాయని క్యాంప్ ఆఫీస్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన ఆయన వెల్లడించారు. వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. మనం యుద్ధ రంగంలో ఉన్నాం. విజయం దిశగా అడుగులు వేయాలి. ప్రజా సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేయాలి. నిజాయితీగా, చిత్తశుద్ధితో ప్రజల తరపున - మిగతా3లో



## భారత్ మాటలలో కాదు... చేతల్లోను చూపిస్తోంది

- క్షమించండి.. అందుకే లేటుగా వచ్చా
- భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉంది
- "జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం
- వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది
- రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి.
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ



## ఏఐ కంటే మానవ మేధ గొప్పది

- ఎన్ని ఏఐలు వచ్చినా... ఐదుగురు మనుషులతో సమానం కాదు
- అన్ని రంగాల్లోనూ ఏఐ హవా
- ప్రభుత్వాలు సైతం ఏఐ బాట ¤ పడుతున్న వైనం
- ఏఐతో యాంత్రీకరణ తప్ప, సృజనాత్మకత ఉండదన్న నందన్ నీలేకని
- ఏఐ సృష్టించలేదు... అనుకరిస్తుందంటూ ఒక్క మాటలో తేల్చేసిన వైనం

## జనసేన ఉండగా ప్రతిపక్షం ఎలా ఇస్తారు?

- "వైకాపా సభ్యులు ప్రతిపక్ష హోదా కోరుతున్నారు.. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన
- మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది
- ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు



స్వర్ణసాగరం అమరావతి

ప్రతిపక్ష హోదా అడిగితే ఇచ్చేది కాదని.. ప్రజలు ఇస్తేనే వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హోదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రతిపక్ష హోదా అంశంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం తర్వాత సభలో ఉంది తామేనని, కాబట్టి ప్రజాగళం వినిపించేందుకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఆ లోటును తాము భర్తీ చేస్తామన్న రీతిలో పవన్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం ముగిశాక.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జనసేన ఎమ్మెల్యేలతో పవన్ మాట్లాడారు. అసెంబ్లీలో అధికార టీడీపీ తర్వాత రెండో అతిపెద్ద పార్టీ జనసేన పార్టీ అలాంటిది జనసేన ఉండగా వైఎస్సార్‌సీపీకి ప్రతిపక్ష - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15906



# భారత్ మాటలలో కాదు... చేతల్లోను చూపిస్తోంది

**పట్నా/భోపాల్:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు.

"10, 12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నాను" అని మోదీ మాట్లాడారు.

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. "జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయి"




అని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపార రంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

**అది సూపర్ ఫుడ్..**

**ఏడాదిలో 300 రోజులు తీసుకుంటా: మోదీ**

మఖానా సూపర్ ఫుడ్ అని, అది ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. 365 రోజుల్లో 300 రోజులు అది తన ఆహారంలో భాగమయ్యేలా చూసుకుంటానని వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న చాలామంది ప్రజలకు అల్పాహారంలో మఖానా ఉంటుందని, అంతర్జాతీయ స్థాయిలో దాని ఉత్పత్తి ఉండాలని పేర్కొన్నారు. సోమవారం బిహార్‌లోని భాగల్‌పుర్‌లో పర్యటించిన సందర్భంగా.. తన ఆహారపు అలవాటు గురించి చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు వార్షిక బడ్జెట్‌లో నిర్మలాసీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. 'మఖానా బోర్డు ఏర్పాటుకు రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. ఈ బోర్డు ద్వారా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడతాయి. రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలనూ పొందేలా బోర్డు చూస్తుంది' అని మంత్రి వివరించారు. దీనికి గుర్తుగా భాగల్‌పుర్ కార్యక్రమంలో మోదీకి మఖానాతో చేసిన దండను వేసి గౌరవించారు.

**లాలూ వ్యాఖ్యలు.. మండిపడిన ప్రధాని**

దిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట ఘటనపై బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసి వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా నిర్వహణలో ఐక్యత కనిపిస్తోంది. భారతదేశ అద్భుతమైన వారసత్వాన్ని కాపాడేందుకు, భవిష్యత్తు నిర్మాణం కోసం ఎన్డీయే ప్రభుత్వం అందరితో కలిసి పనిచేస్తోంది. ఆటవిక రాజ్యాన్ని ప్రోత్సహించే ఈ వ్యక్తులు మన వారసత్వాన్ని, విశ్వాసాలను ద్వేషిస్తున్నారు" అని బిహార్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దుయ్యబట్టారు. కుంభమేళాకు ప్రయాణికులు పోటెత్తడంతో ఇటీవల న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. ఇతర రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. దీనిపై లాలూ ప్రసాద్ యాదవ్ స్పందిస్తూ.. కుంభమేళా అర్థంలేనిదని వ్యాఖ్యలు చేశారు. ఇదంతా బుజ్జగింపు రాజకీయమని ఆ విమర్శలను భాజపా తిప్పికొట్టింది. తాజాగా పీఎం స్పందించారు. ఇక ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో అక్కడి రాజకీయాలు వేడెక్కాయి.

## మార్చి 30 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** మార్చి 30వ తేదీలోగా బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీ రాష్ట్ర విభాగాల్లో ఎన్నికలు పూర్తికాగానే జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహిస్తారు. జేపీ నడ్డా వారసుడిగా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో జరగాల్సి ఉండగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, పెండింగ్‌లో ఉన్న బీజేపీ రాష్ట్ర విభాగాల ఎన్నికలు కారణంగా అది వాయిదా పడుతూ వచ్చింది. పార్టీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికల చేపట్టరాదు. ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు గాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి. రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది. జేపీ నడ్డా తొలుత 2019 జూన్ 17న పార్టీ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకూ కొనసాగారు. 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకూ పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకూ ఆయన ఆ పదవిలో కొనసాగారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకూ, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకూ, బంగారు లక్ష్మణ్ 2000-2001, కె జానా కృష్ణమూర్తి 2001-2002, ఎం వెంకయ్యనాడు 2002-2004, రాజ్‌నాథ్ సింగ్ 2005-2009, 2013-2014, నితిన్ గడ్కరి 2010-2013, అమిత్‌షా 2014-2017, 2017-2020 వరకూ పనిచేశారు. జేపీ నడ్డా 2020 నుంచి పార్టీ అధ్యక్షుడి పదవిలో కొనసాగుతున్నారు.

# వివాదంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా?

**ఢిల్లీ :** సీఎం రేఖా గుప్తా వివాదంలో చిక్కుకున్నారా? అంటే అవుననే అంటున్నారు ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను సీఎం రేఖా గుప్తా అవమానించారని ఆరోపిస్తున్నారు. ఇంతకీ ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఏం జరిగింది?

ఢిల్లీ సీఎం కార్యాలయంలో బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులైన అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని, ఆ ఫొటోల స్థానంలో మహాత్మా గాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ ఫొటోలను ఉంచినట్లు ఆప్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఆప్‌నేత, ఢిల్లీ మాజీ సీఎం అతిషీ మర్లేనా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫొటోల్ని పోస్ట్ చేశారు. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లో తాను సీఎంగా ఉన్న సమయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయని, నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేఖాగుప్తా ఆ ఫొటోల్ని తొలగించి వాటి స్థానంలో రాష్ట్రపతి, ప్రధాని ఫొటోలు పెట్టారని పేర్కొన్నారు. ఇదే అంశంపై అతిషీ మర్లేనా మీడియాతో మాట్లాడారు. బీజేపీ దళిత వ్యతిరేకి. తాజాగా,ఘటనతో ఆధారాలతో సహా భయట పడింది. తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా



ఉన్నప్పుడు ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాల్లో భగత్ సింగ్,అంబేద్కర్ ఫొటోలు పెట్టేలా ఆదేశాలు జారీ చేశారు. అధికారంలోకి వచ్చిన బీజేపీ యాంటీ దళిత్ ఎజెండాతో ముందుకు సాగుతుంది. అంబేద్కర్,భగత్ సింగ్ ఫొటోల్ని తొలగించిందని విమర్శలు గుప్పించారు.

**ఆప్‌కు భయం పట్టుకుంది**

ఆ ఆరోపణల్ని సీఎం రేఖాగుప్తా స్పందించారు. తన కార్యాలయంలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫొటోలు ఉన్నాయంటూ ఆప్ చేస్తున్న ఆరోపణల్ని ఖండించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నాడు పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ నివేదికలను సభలో ప్రవేశపెడతామని ఆదివారం సీఎం రేఖాగుప్తా ప్రకటించారు. ఆ ప్రకటనకు ఆప్ భయపడిందని, ప్రజల్ని మభ్య పెట్టేలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మండిపడ్డారు. మీరెన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా.. కాగ్ నివేదికపై అసెంబ్లీలో చర్చ జరిగి తీరుతుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వ అధిపతి ఫొటో పెట్టకూడదా? దేశ రాష్ట్రపతి ఫొటో పెట్టకూడదా? జాతిపిత గాంధీజీ ఫొటో పెట్టకూడదా? భగత్ సింగ్, అంబేద్కర్ మన మార్గదర్శకులు. అందుకే ఢిల్లీ ముఖ్యమంత్రిగా, ప్రభుత్వ అధిపతిగా, మేం వారి ఫొటోలు పెట్టేందుకు స్థలం కేటాయించాం. ఆప్ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం నా పని కాదు.నేను ప్రజలకు జవాబుదారీగా ఉంటానని స్పష్టం చేశారు.

## దగ్గరవుతున్న థాకరేలు..
## పెళ్లి వేడుకలో మళ్లీ కలుసుకున్న సోదరులు



**ముంబై:** రాజకీయంగా విడిపోయిన కజిన్ బ్రదర్స్ శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే మరోసారి కలుసుకున్నారు. ముంబైలోని అంధేరిలో ఆదివారంనాడు జరిగిన ప్రభుత్వ అధికారి మహేంద్ కల్యాణ్కర్ కుమారుడి వివాహానికి వీరిరువురూ హాజరయ్యారు. ఉద్ధవ్ థాకరే, ఆయన భార్య రష్మిని రాజ్ థాకరే కలుసుకోవడంతో ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుంటూ అహ్లాదంగా కనిపించారు. గత రెండు నెలల్లో పెళ్లి వేడుకల్లో థాకరే సోదరులు కలవడం ఇది మూడోసారి. దీంతో వీరి కలయికకు రాజకీయ ప్రాధాన్యం ఉండవచ్చంటూ ఊహాగానాలు వెలువడుతున్నాయి. కొద్దికాలంగా ఇటు అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవీఏ)లో లుకలుకలు మొదలయ్యాయనే ప్రచారం జరుగుతోంది. కూటముల్లో చీలికలు అనివార్యం కావచ్చని చెబుతున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరుగనుండటం, ఆయా పార్టీలు సొంతంగా బరిలోకి దిగుతామని ప్రకటిస్తున్న క్రమంలో థాకరే సోదరులు ఇటీవల వరుస కార్యక్రమాల్లో కలుస్తుండటం పలు ఊహాగానాలకు దారితీస్తోంది. ఇద్దరు సోదరులు తిరిగి చేతులు కలుపుతారనే ప్రచారం జరుగుతోంది. అవిభక్త శివసేనను 2005లో రాజ్‌థాకరే విడిచిపెట్టాడు. 2006లో సొంతంగా ఎంఎన్ఎస్ పార్టీని స్థాపించారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏలో భాగస్వామిగా ఉన్న శివసేన (యూబీటీ) 20 సీట్లు గెలుచుకోగా, ఎంఎన్ఎస్ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. రాజ్‌థాకరే కుమారుడు కూడా ఓటమి చవిచూశాడు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు శివసేన (యూబీటీ) ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, రాజ్‌థాకరేను ఎంఎన్ఎస్ కలుపుకొని వెళ్తుందా, కలిసి పనిచేసేందుకు ఇద్దరు సోదరులు ముందుకు వస్తారా అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.

# నేపాల్‌కు 10 లక్షలమంది భారతీయులు

మహాశివరాత్రి.. 'హరహర మహాదేవ..శంభో శంకర' అంటూ శివనామస్మరణలతో మారుమోగనున్న శివాలయాలు. భక్తిపావశ్యంలో శివభక్తులు మునిగితేలే వేళ.. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయానికి లెక్కకుమించినంతమంది భారతీయులు తరలివెళ్లనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు భారత్ నుంచి సుమారు పది లక్షల మంది భక్తులు తరలివెళుతున్నారు. భాగమతి నది ఒడ్డున ఉన్న ఐదవ శతాబ్దపు ఈ ఆలయంలో శివరాత్రి పూజలు నిర్వహించేందుకు నాలుగువేల మంది సాధువులతో పాటు, వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారని పశుపతినాథ ఆలయ ట్రస్ట్ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాయని పశుపతి ట్రస్ట్ ప్రతినిధి తెలిపారు. శివరాత్రి రోజున భక్తుల భద్రతకు 10 వేల మంది భద్రతా సిబ్బందిని నియమించారు. అలాగే 5,000 మంది స్వచ్ఛంద సేవకులను భక్తులకు సేవలు అందించనున్నారు. మహాశివరాత్రి నాడు తెల్లవారుజామున 2.15 గంటలకు పశుపతినాథ్ ఆలయం తెరుచుకుంటుందని, ఆలయంలోని నాలుగు ద్వారాల నుండి భక్తులు మహాశివలింగాన్ని దర్శనం చేసుకునేందుకు అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో మద్యం, మాంసం, చేపల అమ్మకం, వినియోగాలను నిషేధిస్తూ ఖాట్మండు జిల్లా పరిపాలన కార్యాలయం నోటీసు జారీ చేసింది. సోమవారం నుండి గురువారం వరకు ఈ నిషేధం అమలులో ఉంటుంది. దీనిని ఉల్లంఘించిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. హిమాలయాలు శివుని నివాసమని హిందువులు ప్రగాఢంగా నమ్ముతారు. నేపాల్‌లో పెద్ద సంఖ్యలో శైవులు ఉన్నారు. వీరు శివుణ్ణి ప్రధానంగా ఆరాధిస్తుంటారు.



## మహాకుంభమేళాపై సోషల్ మీడియాలో
## తప్పుదారి పట్టించే కంటెంట్.. కేసులు నమోదు



**ఇంటర్నెట్ డెస్క్:** మహాకుంభమేళాపై తప్పుదారి పట్టించే కంటెంట్‌ను సోషల్ మీడియాలో పెట్టిన వారిపై కేసులు నమోదు చేసినట్టు మహాకుంభ్ డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. మొత్తం 140 సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు వెల్లించారు. ఇక రాబోయే మహా శివరాత్రి పండుగకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు కూడా ఆయన వెల్లడించారు. మహాకుంభ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎంత పెద్ద జన సందోహానికైనా తాము పూర్తిస్థాయి సన్నద్ధతతో ఉన్నట్టు భరోసా ఇచ్చారు. ఇక కుంభమేళా సందర్భంగా ఆదివారం నాటి వరకూ త్రివేణి సంగమంలో దాదాపు 62 కోట్ల మంది పుణ్య స్నానాలు చేశారని ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇక ప్రయాణికుల రద్దీ నిర్వహణ కొరకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల భద్రత కోసం పలు చర్యలు తీసుకున్నారు. ఇక వచ్చే మహాశివరాత్రికి కూడా భారీగా భక్తజన సందోహం మహాకుంభ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. శివరాత్రి రోజు స్నానాలకు సంబంధించి మహాకుంభ ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేశారు. అదనపు భద్రతా సిబ్బందిని నియమించాము. అన్ని చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేశాము. పుణ్యస్నానికి కొచ్చిన ప్రయాణికులు వేచి చూసేందుకు హోల్డింగ్ ఏరియా కూడా సిద్ధం చేశాము" అని తెలిపారు. రద్దీ కారణంగా అవాంఛిత ఘటనలు జరగకుండా రైళ్లకు సంబంధించి ఎక్కడిక్కడ అనౌన్స్‌మెంట్లు వినిపించేలా స్పీకర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోల రగడ.. ఢిల్లీ అసెంబ్లీలో తొలిరోజే హైడ్రామా

**న్యూఢిల్లీ:** బీజేపీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చాక సోమవారం మొదలైన తొలి అసెంబ్లీ సమావేశాల మొదటిరోజే సభలో హైడ్రామా చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, షహీద్ భగత్ సింగ్ ఫోటోలను తొలగించారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ విపక్ష నేత అతిషి ఆరోపించారు. బీజేపీ దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని అన్నారు. దీంతో అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. అతిషికి మద్దతుగా విపక్ష సభ్యులు సైతం నిరసకు దిగడంతో ఉభయ పక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. సభలో ఉద్రిక పరిస్థితులు తలెత్తడంతో స్పీకర్ విజేందర్ గుప్తా జోక్యం చేసుకుని విపక్ష నేతలను మందలించారు. ఇది కర్టెసీ అడ్రెస్ అని, దీనిని రాజకీయ వేదక చేయవద్దని కోరారు. సభ సజావుగా సాగాలని విపక్షాలు కోరుకోవడం లేదని, సభా కార్యక్రమాలను అడ్డుతగిలే ఉద్దేశంతో వచ్చినట్టు కనిపిస్తోందని అన్నారు. సభ గౌరవాన్ని కాపాడాలని సూచించారు. అధికార, విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో సభను 15 నిమిషాల పాటు స్పీకర్ వాయిదా వేశారు.



**సీఎం స్పందనిదే..**

సీఎం కార్యాలయం నుంచి అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలు తొలగించారంటూ విపక్షం చేసిన ఆరోపణను ముఖ్యమంత్రి రేఖాగుప్తా తిప్పికొట్టారు. అంబేద్కర్, భగత్ సింగ్‌ను అడ్డుపెట్టుకుని తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆప్‌ను విమర్శించారు. ప్రభుత్వాధిపతుల ఫోటోలు పెట్టవద్దా? దేశ రాష్ట్రపతి ఫోటో ఉంచొద్దా? జాతిపిత గాంధీజీ ఫోటో పెట్టవద్దా? అని ప్రశ్నించారు. అంబేద్కర్, భగత్ సింగ్ ఎంతో గౌరవనీయులని, దేశానికి మార్గ నిర్దేశకులని అన్నారు. వారికి కూడా కార్యాలయంలో చోటు ఉంటుందన్నారు. "ఈ గది (సీఎం కార్యాలయం) ఢిల్లీ సీఎం గది. వాళ్లకి సమాధానం చెప్పడం నా పని కాదు. నేను ప్రజలకు జవాబుదారీని" అని అన్నారు.

## ఏఐ కంటే మానవ మేధ గొప్పది

ఇప్పుడు దాదాపు ప్రతి రంగాన్ని ఏఐ (కృత్రిమ మేధ) టెక్నాలజీ శాసించే పరిస్థితి నెలకొంది. ఏఐతో పనులు సులువుగా నెరవేరుతుండడంతో, ప్రభుత్వాలు సైతం ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని ఆలోచనలు మరోలా ఉన్నాయి. మీరు ప్రపంచంలోని ఏఐలు అన్నింటినీ తీసుకురండి... కానీ ఐదుగురు మనుషులు కలిసి పనిచేసిన దాంతో సమానం కాదు అని అన్నారు. ఏఐ కంటే మానవ మేధ గొప్పదని మీరే అంటారు అని వ్యాఖ్యానించారు. బొత్తిగా తెలియని సాంకేతిక నైపుణ్యాల కోసం పాకులాడడం కంటే, ఏఐ ప్రతిఫలించలేని స్వీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఏఐ ఎంతో యాంత్రికమైన వ్యవస్థ అని, ఇది మానవ శక్తిని పూర్తిగా భర్తీ చేయలేదని అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా, మనిషికి మాత్రమే సాధ్యమైన అంశాలు కొన్ని ఉంటాయని... పరస్పర సహకారం, సృజనాత్మకత, సానుభూతి, నాయకత్వం వంటి విషయాల్లో మానవ శక్తిని ఏఐ అధిగమించలేదని నందన్ నీలేకని వివరించారు. ఏఐ ఎంత యాంత్రికంగా మారుతుందో, మానవ గుణాలు అంత విలువైనవిగా మారతాయని పేర్కొన్నారు. ఏఐ ఎప్పుడూ సృష్టించలేదని, కేవలం అనుకరిస్తుందని నందన్ నీలేకని ఒక్క మాటలో తేల్చేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# దుష్పరిపాలన నుంచి విముక్తి





-మొదటిపేజీ తరువాయి

విపత్కర పరిస్థితి గురించి నేను ఈ సభలో గతంలో చేసిన ప్రసంగాన్ని సభ దష్టికి తీసుకొస్తున్నాను. గత ఐదేళ్లలో (2019%-%24) జరిగిన దుర్మార్గపు పాలన రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచుకు చేర్చింది. గత ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ఏడు శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశాను. ఈ శ్వేతపత్రాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దుర్వినియోగాన్ని బయటపెట్టాయి. రాష్ట్ర వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ, ఎక్సైజ్, ఇసుక తవ్వకాల్లో లోపభూయిష్ట విధానాలతో రాష్ట్ర ఆదాయానికి గండిపడటం, ప్రభుత్వ పన్నులను దారి మళ్లించడం ద్వారా 25 సంవత్సరాల భవిష్యత్తు ఆదాయాన్ని కోల్పోవడం, అధిక రుణ స్థాయి మరియు అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకోవడం, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకం నిధుల మళ్లింపు, అన్ని ప్రాజెక్టులను స్తంభింపజేయడం ద్వారా నీటిపారుదల రంగం పతనం, ఇంధన రంగం విధ్వంసం, రూ.1.35 లక్షల కోట్ల మేర అప్పులు ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి దార్శనిక నాయకత్వంలో నా ప్రభుత్వం ఆరు హామీలను అమలు చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర పునరుజ్జీవనం కోసం నిరంతరం కషి చేస్తూ బ్రాండ్ ఆంధ్ర పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం ప్రారంభించాము. మొదటి కొద్ది రోజుల్లోనే, మేము మా వాగ్దానాలను నెరవేర్చడానికి మరియు ప్రజల జీవితాలలో స్పష్టమైన మెరుగుదలలను తీసుకురావడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నాము. అవేవంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను రూ.4,000 లకు పెంచడం, విద్యా రంగాన్ని బలోపేతం చేయడం కోసం 16,347 మంది ఉపాధ్యాయుల నియామకానికి మెగా డిఎస్‌సిని ప్రకటించడం, ఉపాధి అవకాశాలను అంచనా వేయడానికి మరియు పెంచడానికి నైపుణ్య గణనను నిర్వహించడం, 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, గుంతలు లేని రోడ్ల కోసం మిషన్, ఉచిత ఇసుక పాలసీ విధానం అమలు. గత ప్రభుత్వం నిలిపివేసిన 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించి రూ.9,371 కోట్ల అప్పులు తీర్చాం. ఇది ప్రస్తుత మరియు భవిష్యత్తు సంవత్సరాలకు భారత ప్రభుత్వం నుండి మరిన్ని విడుదలలకు ప్రేరేపించింది. ఆర్థిక కార్యకలాపాలను పునరుద్ధరించడానికి, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి నీటిపారుదల, రోడ్లు, ఇతర పనులకు సంబంధించి రూ.10,125 కోట్ల బిల్లులను క్లియర్ చేశాం. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న రూ.2,488 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లను విడుదల చేయడం ద్వారా స్థానిక పాలనను బలోపేతం చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి నిర్మిస్తామని ఇటీవల శాసనసభ ఎన్నికలలో ఎన్.డి.ఏ. హామీ ఇచ్చినట్లుగా పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు, అమరావతి రాజధాని ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు కర్మాగారం పునరుద్ధరణ, కొత్త రైల్వే జోన్ ఏర్పాటు హామీలను నెరవేర్చాలనే మా నిబద్ధతకు ఇది నిదర్శనం. సుస్థిర వద్ధి, శ్రేయస్సుకు దోహదపడే 22 కొత్త విధానాలను ప్రారంభించడం ద్వారా బలమైన పునాది వేశాం. నా ప్రభుత్వం పది సూత్రాలు %-% స్వర్ణాంధ్ర 2047 సుభిక్ష భవిష్యత్తు కోసం మన దార్శనికతను నిర్వచించే పది మార్గదర్శక సూత్రాలను రూపొందించింది. ఇందులో పూర్తిగా పేదరికం నిర్మూలన, మానవ వనరుల అభివద్ధి %-% జనాభా నియంత్రణ, నైపుణ్యం పెంపుదల మరియు ఉపాధికల్పన, నీటి భద్రత, రైతు%-%అగ్రిటెక్, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, వ్యయ నియంత్రణ, విద్యుత్ %-% ఇంధనం, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛాంధ్ర, విస్తత సాంకేతికత ఏకీకరణ స్వర్ణాంధ్ర :2047, వికసిత్ భారత్ దార్శనికతతో నా ప్రభుత్వం 'పీపుల్ ఫస్ట్' విధానంతో స్వర్ణాంధ్ర సాధించడానికి సమగ్ర రోడ్ మ్యాప్‌ను అమలు చేస్తోంది. మేము ఆలయ అర్చకుల గౌరవ వేతనాన్ని రూ.15,000 లకు, నాయీబ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని రూ.25,000 లకు పెంచడం జరిగింది. నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3,000 ల భత్యాన్ని ఇవ్వడమవుతున్నది. వరుసగా రూ.10,000, రూ.5,000 చెల్లిస్తున్న ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగులో ఉన్న గౌరవ వేతనాలను ఇటీవల విడుదల చేయడం జరిగింది. వ్యవసాయం, ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యం మధ్య అనుసంధానంపై దష్టి పెట్టడం ద్వారా మన జనాభా యొక్క మారుతున్న ధోరణులను కూడా మేము పరిష్కరిస్తున్నాం. ప్రోటీన్ అధికంగా ఉండే గుడ్లు మరియు సేంద్రీయ ఉత్పత్తులు వంటి ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రజలు ఎక్కువగా ఎంచుకుంటున్నారు మరియు ఆంధ్రప్రదేశ్ ఈ మార్పులో అగ్రగామిగా ఉంది. సాంకేతికత, నివారక సంరక్షణ మరియు సంపూర్ణ ఆరోగ్య విధానాలను సమ్మిళితం చేయడం ద్వారా, మేము ఆరోగ్యకరమైన, మరింత సమర్థవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్నాం, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నాం.

కరవు రహిత రాష్ట్ర లక్ష్యాన్ని సాధించే దిశగా, మా ప్రభుత్వం పోలవరం నుండి బనకచెర్ల నదీ అనుసంధాన ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇది లింక్ కాలువ ద్వారా గోదావరి నది నుండి బనకచెర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటిని బదిలీ చేస్తుంది. ఈ పరివర్తనాత్మక ప్రాజెక్టు కేవలం సాగు నీటిపారుదలకు సంబంధించినది మాత్రమే కాదు, ఇది జీవితాలను మార్చడం, కరువును అభివద్ధిగా, కొరతను సమద్ధిగా మరియు నిరాశను నమ్మకంగా మారుస్తున్నది. ఒకప్పుడు సుదూర స్వప్నంగా ఉన్న నీరు ఇప్పుడు సాకారమై, రాయలసీమను నీటి సురక్షిత ప్రాంతంగా మార్చనుంది. రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రకతి సేద్య అనుసరణను 10.68 లక్షల మంది రైతుల నుంచి 50 లక్షల మంది రైతులకు పెంచడానికి, విస్తీర్ణాన్ని 4.95 లక్షల హెక్టార్ల నుంచి 20 లక్షల హెక్టార్లకు పెంచి, ప్రకతి సేద్యంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేయాలనే లక్ష్యంతో ప్రకతి సేద్య పద్ధతులను అవలంభించేలా మేము రైతులను ప్రోత్సహిస్తున్నాం అని గవర్నర్ వెల్లడించారు.

# టీడీపీ హామీలు మోసాలుగానే మిగిలాయి

-మొదటిపేజీ తరువాయి

పోరాటం చేయాలి. ప్రజలకు తోడుగా ఉంటూ, వారితో మమేకమ్మెతే గెలుపు సాధించినట్లే. అందుకనే ప్రజా సమస్యలపై పోరాటంలో వెనుకడుగు వేయవద్దు. మనం వేసే ప్రతి అడుగు పార్టీ ప్రతిష్టను పెంచేదిలా ఉండాలి. ఎక్కడా రాజీ పడకూడదు. ఈ ప్రభుత్వాన్ని చూసి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరికీ నేను భరోసా ఇస్తున్నాను. మీ భవిష్యత్తుకు నాది భరోసా. నేను మరో 30 ఏళ్లు రాజకీయాలు చేస్తాను. ప్రతిపక్షంలో మన సమర్థతను నిరూపించుకోవడానికి ఇదొక అవకాశం. పార్టీ కోసం, ప్రజల కోసం గట్టిగా పని చేస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. కళ్లు మూసుకుని, తెరిచేలోగా ఏడాది గడిచిపోతుంది. జమిలి ఎన్నికలు అంటున్నారు. అదే జరిగితే ఎన్నికలు మరింత ముందుగా వస్తాయి. అందుకే ప్రజా సమస్యల విషయంలో ఎక్కడా రాజీ వద్దు. ప్రజల తరపున గొంతు విప్పే విషయంలో ఎక్కడా తగ్గాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో మనం విలువలు, విశ్వసనీయత పాటిస్తున్నాం కాబట్టే ఎన్నో క్లిష్ట పరిస్థితులు అధిగమించాం. అసెంబ్లీలో మనం తప్ప వేరే ప్రతిపక్షం లేదు. ప్రతిపక్ష హోదా విషయంలో అధికార పార్టీ వైఖరిని ప్రజలకు తేటతెల్లం చేసేందుకే ఇవాళ అసెంబ్లీకి వెళ్లాం. మనకు ప్రతిపక్ష హోదా ఇస్తే.. హక్కుగా మనకు



సమయం ఇవ్వాల్సి వస్తుంది. సభా నాయకుడికి దాదాపు సమానమ్కెన స్థాయిలో సమయం ఇవ్వాల్సి ఉంటుంది. అందుకనే ప్రతిపక్ష హోదాను ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. సభలో ప్రతిపక్షం స్వరం వినాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాలి. కాగా, సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూటమి ప్రభుత్వం అన్యాయంగా ఇళ్ల పట్టాలు రద్దు చేస్తోందని ప్రస్తావించారు. దీనిపై స్పందించిన వ్కెయస్ జగన్.. మన హయాంలో 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. పార్టీలు చూడకుండా, పక్షపాతం లేకుండా ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఎవర్కెనా ఇల్లు కట్టుకోకపోతే ప్రభుత్వమే వారికి ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలి. అంతేకానీ పేదలప్కె కక్ష కట్టి పట్టాలు రద్దు చేయడం ఏంటి? పట్టాలు రద్దు చేస్తే తప్పకుండా కోర్టును ఆశ్రయిస్తాం. కాలనీలు పేర్లు కూడా మారుస్తున్నారని కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రస్తావించగా.. ఎవరు ఇళ్లస్థలాలిచ్చారో, ఎవరు కాలనీలు ఏర్పాటు చేశారో ప్రజలకు తెలుసు. విజయవాడలో అంబేద్కర్ స్మృతివనాన్ని మనమే నిర్మించాం. కానీ పేరు తీసేయాలన్న ఉద్దేశంతో ఏకంగా అంబేద్కర్ విగ్రహం మీదే దాడికి దిగారు. ప్రభుత్వ ఆదేశాలతోనే అదంతా జరిగింది. అధికారులే స్వయంగా దానికి ఒడిగట్టారు. మరి స్మృతివనం ఎవరు కట్టారో ప్రజలకు తెలియదా? ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా ప్రజలకు రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చి మంచి చేశాం. మనమిచ్చిన పథకాలన్నీ రద్దు చేశారు. నోటి దాకా వచ్చిన కూడును తీసేశారు. టీడీపీ వాళ్లు ఇస్తామన్న పథకాలన్నీ మోసాలుగా మిగిలాయని ఈ సందర్భంగా వ్కెయస్ జగన్ గుర్తు చేశారు.

## విద్యుదాఘాతంతో
# నలుగురు దుర్మరణం

**గోశాలలో బావి శుభ్రం చేస్తుండగా ప్రమాదం**
**గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో ఘటన**

పెదకాకాని :

గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో విద్యుదాఘాతంతో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన సోమవారం నంబూరు కాళీ బాబా ఆశ్రమం సమీపంలోని గోశాలలో జరిగింది. గుంటూరు జిల్లా తెనాలి సమీపంలోని చినరావూరుకు చెందిన గండాల మహంకాళి (29), అదే ప్రాంతానికి చెందిన వేటగిరి బాలయ్య (45), దుగ్గిరాల మండలం పెనుమూడి గ్రామానికి చెందిన యాకుల రాజేష్ (20) గత సంవత్సర కాలంగా గోశాలలో కూలీలుగా పనిచేస్తున్నారు. గోశాలలో సేవ చ్ఛేసందుకు సత్తెనపల్లి సమీపంలోని కట్టమూరు గ్రామానికి చెందిన మండాది కాళీ బాబు(52) గోశాల వద్దకు వచ్చాడు. గోశాలలోని వరల బావిలో దిగి శుభ్రం చ్ఛేస క్రమంలో లోపల ఉన్న నీటిని బయటికి పంపేందుకు విద్యుత్ కంప్రెషర్‌తో ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో కంప్రెషర్‌కు ఉన్న వైర్లు తెగి విద్యుత్ సరఫరా అయింది. బావిలో దిగేటప్పుడు ఇనుప నిచ్చెన వేసుకొని దిగడంతో తొలుత మహంకాళి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. ఇది గమనించి కాపాడే ప్రయత్నంలో రాజేష్, బాలయ్య, కాళీ బాబు కూడా విద్యుదాఘాతానికి గురై నిమిషాల వ్యవధిలోనే నలుగురూ దుర్మరణం చెందారు. ఘటనా స్థలాన్ని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ పరిశీలించారు.



**మంత్రి గొట్టిపాటి దిగ్భ్రాంతి**

గుంటూరు జిల్లా పెదకాకాని విద్యుదాఘాతం దుర్ఘటనపై ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ?ధూళిపాళ నరేంద్రతో ఈ ఘటనపై గొట్టిపాటి ఆరాతీశారు. మృతుల కుటుంబానికి ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## ఫైబర్‌నెట్ చైర్మన్ జీవీ రెడ్డి రాజీనామా

-మొదటిపేజీ తరువాయి

ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్‌ను బదిలీ చేసి, జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.

**చినికి చినికి...**

యువకుడు, ఉత్సాహవంతుడైన జీవీ రెడ్డిని టీడీపీ తొలి నుంచీ ప్రోత్సహించింది. ఆయనను జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడంతోపాటు... అధికారంలోకి రాగానే కీలకమైన ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా నియమించింది. అయితే... సంస్థ ఎండీ దినేశ్ కుమార్‌పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వరుస ప్రెస్‌మీట్లు పెట్టారు. ఫైబర్‌నెట్ ఎండీగా దినేశ్ కుమార్ బాధ్యతలు చేపట్టాక నెట్‌వర్క్ సేవల్లో వేగం తగ్గిందని... వైసీపీ హయాంలో నియమితులైనవారిని తొలగించలేదని... ఫైబర్‌నెట్ ఎంఎసవోలను ఏనాడూ కలసి మాట్లాడలేదని మండిపడ్డారు. 'దినేశ్ కుమార్‌ది రాజద్రోహం' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకే సంస్థకు చెందిన చైర్మన్, ఎండీ మధ్య వివాదాలు బహిర్గతం కావడాన్ని ప్రభుత్వం ఒకింత సీరియ్‌సగా తీసుకుంది. దీనిపై తొలుత మంత్రి బీసీ జనార్దన రెడ్డి వద్ద పంచాయితీ జరిగింది. అధికారులపై బహిరంగ ఆరోపణలు సరికాదని, సమయానుకూలంగా స్పందించాలని జీవీ రెడ్డికి పార్టీ పెద్దలు కూడా హితవు పలికారు. తర్వాత... జీవీ రెడ్డి నేరుగా ముఖ్యమంత్రిని కలిసి తన వివరణ ఇచ్చారు. "అక్కడేం జరుగుతోందో నాకు తెలుసు. అధికారులతో పని చేయించుకోవాలి. సంయమనం ప్రదర్శిస్తూ... సందర్భాన్ని బట్టి స్పందించాలి" అని చంద్రబాబు సూటిగా చెప్పారు. అదే సమయంలో... జీవీ రెడ్డి చెప్పిన విషయాలను పరిగణనలోనికి తీసుకుని దినేశ్ కుమార్‌తో మాట్లాడాలని సీఎంవో అధికారులకు పురమాయించారు. కానీ... ఈ సమాచారం తెలియకో, చంద్రబాబు తన వాదనను వినిపించుకోలేదనే ఆక్రోశంతోనో జీవీరెడ్డి తన పదవికి, పార్టీకి రాజీనామా చేసేశారు.

**దినేశ్ పోస్టులకూ ఎసరు...**

ఇటీవల టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్యామలరావు మధ్య విభేదాలు బట్టబయలు కావడాన్ని ప్రభుత్వం సీరియ్‌సగా తీసుకుంది. కానీ, చర్యలు తీసుకునేదాకా వెళ్లలేదు. గత అనుభవం నేపథ్యంలో ఫైబర్‌నెట్ చైర్మన్, ఎండీ మధ్య విభేదాలపై తీవ్రంగా స్పందించింది. సోమవారం రాత్రి అప్పటికప్పుడు జీవీ రెడ్డి రాజీనామాను ఆమోదించింది. అదే సమయంలో ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్‌ను కూడా ఫైబర్‌నెట్ ఎండీ పోస్టు నుంచి తప్పించింది. నిజానికి... ఆయన ఉత్సాహంగా పనిచేస్తారనే ఉద్దేశంతో ఏకంగా నాలుగు పోస్టులు కట్టబెట్టారు. అందులో... చంద్రబాబుకు ఎంతో ఇష్టమైన ఆర్టీజీఎస్ సీఈవోతోపాటు ఫైబర్‌నెట్, డ్రోన్ కార్పొరేషన్, ఏపీ గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లకు ఎండీగా నియమించారు. ఇప్పుడు అన్ని బాధ్యతల నుంచి తప్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సోమవారంనాడు ఉత్తర్వు జారీ చేశారు.

**ఆవేశం... అలసత్వం**

ఫైబర్‌నెట్‌కు ఎండీగా ఉంటూ ఇతర సంస్థ?లకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న దినేశ్ కుమార్.. అనుబంధ వ్యవహారాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ కోసం 'వ్యూహం' తీసి... 'వ్యూస్'కు మించి సొమ్ములు తీసుకున్న సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మపై కేసు పెట్టాలంటూ సంస్థ చైర్మన్‌గా జీవీ రెడ్డి చేసిన సూచనలనూ దినేశ్ కుమార్ పట్టించుకోలేదని తెలుస్తోంది. ఇదేవిధంగా జగన్ జమానాలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవడంలోనూ మీనమేషాలు లెక్కించారనే విమర్శలు వచ్చాయి. సంస్థ చైర్మన్‌గా తాను తీసుకుంటున్న చొరవ, వేగానికి తగినట్లుగా దినేశ్ కుమార్ స్పందించడం లేదన్నది జీవీ రెడ్డి ప్రధాన అభ్యంతరం! ఈ క్రమంలోనే మీడియా ముందుకొచ్చి తీవ్ర విమర్శలు చేశారు. ఆ వివాదమే ఇప్పుడు చినికి చినికి గాలివానగా మారింది. ఎవరికి వారు ఇలా రచ్చకెక్కితే సహించేది లేదని ప్రభుత్వం సూటిగా సంకేతాలు పంపింది.

## జనసేన ఉండగా ప్రతిపక్షం ఎలా ఇస్తారు?

-మొదటిపేజీ తరువాయి

హోదా ఎలా ఇస్తారు?. జనసేన కంటే ఒక్క సీటు వచ్చి ఉన్నా వాళ్లకు ప్రతిపక్ష హోదా దక్కేది. ఓట్ల శాతం ప్రకారం ప్రతిపక్ష హోదా కావాలని అనుకుంటే గనుక జర్మనీకి వెళ్లాలి. ఎందుకంటే అక్కడ మాత్రమే అది సాధ్యమవుతుంది. ఇవాళ గవర్నర్ ప్రసంగాన్ని వైఎస్సార్‌సీపీ బహిష్కరించడం కరెక్ట్ కాదు. అది ఎవరో ఇచ్చేది కాదు. గౌరవీనయులైన సీఎం చంద్రబాబుగారి చేతిలో అది లేదు. దానికి రూల్స్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వబడదు. దానికి మీరు ప్రిపేర్ అవ్వండి" అని పవన్ వైఎస్సార్‌సీపీని ఉద్దేశించి అన్నారు.

"వైకాపా సభ్యులు ప్రతిపక్ష హోదా కోరుతున్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన. మాకంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హోదా దక్కేది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రండి.. సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయండి. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారు. వైకాపా సభ్యులు హుందాగా ప్రవర్తించాలి. సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైకాపాకు ప్రతిపక్ష హోదా రాదు. వాళ్లని అవమానపరచాలనో.. తగ్గించాలనో కాదు. ఆ హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయి. దాన్ని దృష్టిలో పెట్టుకుని వైకాపా సభ్యులు ప్రవర్తించాలి. ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలి" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

**ఆయన నాయకత్వం చాలా అవసరం.. పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు**

అమరావతి: "ఒక వ్యక్తి ధైర్యం మెజార్టీ కలిగిస్తుంది" లీ క్వాన్ యూ దీనికి పరిపూర్ణ చిహ్నం, సంపూర్ణ సంకల్పం, నాయకత్వం ద్వారా దేశం ఆకాంక్షలను వాస్తవంగా మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. సింగపూర్ సాధారణ మత్స్యకార గ్రామం నుంచి గ్లోబల్ పవర్‌హౌస్‌కు ప్రయాణించడం గొప్ప అని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. లీ క్వాన్ యూ దూరదృష్టి, నాయకత్వం, సంకల్పానికి నిదర్శనమని ప్రశంసించారు. హార్డ్ ట్రూత్స్ మరియు వన్ మ్యాన్స్ వ్యూ ఆఫ్ ది వరల్డ్ అనే ఆలోచనాత్మక బహుమతి కోసం రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ కాన్సులేట్ జనరల్ మిస్టర్ ఎడ్గార్ పాంగ్ మరియు కాన్సుల్ శ్రీమతి వైష్ణవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అమూల్యమైన పుస్తకాలు పాలన, నాయకత్వం గురించి లోతైన అంతర్దృష్టులను అందిస్తాయని చెప్పుకొచ్చారు. సింగపూర్, ఆంధ్రప్రదేశ్ మధ్య భాగస్వామ్య పురోగతి భవిష్యత్తును నిర్మించడానికి మా సంబంధాలను బలోపేతం చేయడానికి ఎదురు చూస్తున్నామని అన్నారు. ఇది భారతదేశ సంబంధాన్ని బలోపేతం చేస్తుందని పవన్ కల్యాణ్ తెలిపారు.

## జనం ఛీ కొడుతున్నా
# తీరు మారదా?

**11 మంది ఎమ్మెల్యేలతో 11 నిమిషాలు**
**ఉండటానికా సభకు వచ్చింది?: జగన్‌పై షర్మిల ఫైర్**



**అమరావతి** : 'జనాలు ఛీ కొడుతున్నా వైసీపీ అధ్యక్షుడు జగన్ తీరు మాత్రం మారలేదు. 11 మంది ఎమ్మెల్యేలతో కలిసి 11 నిమిషాలు ఉండటానికా అసెంబ్లీకి వచ్చింది?' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. సోమవారం ఆమె ఎక్స్‌లో స్పందించారు. 'ప్రజా సమస్యల కన్నా మీకు ప్రతిపక్ష హోదానే ముఖ్యమా? సభ్యత్వాలు రద్దవుతాయనే భయంతో హాజరు కోసం వచ్చారా? కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడానికి మీకు ప్రతిపక్ష హోదానే కావాలా? ప్రజల శ్రేయస్సు కంటే మీకు పదవులే ముఖ్యమని అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకున్నారు. సభకు వెళ్లే దమ్ము లేకపోతే తక్షణం పదవులకు రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్ చేస్తున్నాం' అని అన్నారు. సోమవారం శాసనసభలో గవర్నర్ చేసిన ప్రసంగంలో కొత్తదనమేదీ లేదని షర్మిలరెడ్డి పెదవి విరించారు. బడ్జెట్ ప్రసంగంలో గవర్నర్ అర్థ సత్యాలు చెప్పారన్నారు. సూపర్ సిక్స్ హామీలపై కూటమి ప్రభుత్వం స్పష్టతను ఇవ్వలేదన్నారు.

# చిత్తూరు కలెక్టరేట్ వద్ద నూతన వర్మీ కంపోస్ట్ స్టాల్ ప్రారంభం

### వర్మీ కంపోస్ట్ ద్వారా మట్టికి పోషకాలను అందించి, పంట దిగుబడిని పెంచండి జిల్లా కలెక్టర్

**కాణిపాకం,ఫిబ్రవరి 24 స్వర్ణ సాగరం**

కాణిపాకం ఐరాల మండలం విస్తీర్ణ అధికారి కుసుమ కుమారి ఏర్పాటుచేసిన వర్మీ కంపోస్ట్ ద్వారా మట్టికి పోషకాలను అందించి, పంట దిగుబడిని పెంచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణ లో ఘన వ్యర్థాలను పునర్వినియోగపరచడం, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా వర్మీ కంపోస్ట్ స్టాల్ ను జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారి సుధాకర్ రావు, డి పి ఆర్ సి జిల్లా కొ ఆర్డినేటర్ షణ్ముఖ రావులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ వినియోగం వల్ల రైతులకు మంచి లాభాలు ఉండటమే కాకుండా, పర్యావరణహితం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం నకు స్వచ్ఛ భారత్ మిషన్ తోడ్పాటును అందించడంతో పాటు, వ్యవసాయంలో సేంద్రియ విధానాలను ప్రోత్సహించేందుకు తోడ్పడుతుందనన్నారు. రైతులు, వ్యవసాయంతో మక్కువ ఉన్న వారు ప్రతి సోమవారం స్టాల్‌ను సందర్శించి, నాణ్యమైన వర్మీ కంపోస్ట్ ను పొందవచ్చన్నారు. వర్మీ కంపోస్ట్ మట్టి పోషకాలను అందించడంతో పాటు, పంట దిగుబడిని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామ పంచాయతీలోని గ్రీన్ అంబాసిడర్ ద్వారా ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి తీసుకుని షెడ్ బయట ఉన్న నాడేప్ తొట్టిలలో తడి చెత్తను లేయర్లుగా వేసి 50 రోజుల వరకు రోజు నీటితో తడుపుతూ బాగా కుళ్లి ఎరువు లాగా అయ్యే లాగా చేసి తర్వాత దానిని తీసి జల్లి పట్టి షెడ్ లోపల ఉన్న వర్మీ తొట్టెలో నింపి వానపాములను వదిలిన నెల రోజుల పాటు రోజు నీరు పట్టిన తర్వాత నాణ్యమైన వర్మీ కంపోస్టు రసాయన ఎరువులపై ఆధారపడకుండా సహజసిద్ధమైన సాగుకు దోహదపడుతుందన్నారు. వర్మీ కంపోస్ట్ కేజీ పది రూపాయల లెక్కన అందించడం జరుగుతుందని ఒక కేజీ,రెండు కేజీలు,5 కేజీల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.




## ప్రభుత్వం హాస్పిటల్ కి వచ్చేరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

### డి పి యమ్ ఓ శ్రీనివాసులు...

**స్వర్ణ సాగరం న్యూస్, దొరవారిసత్రం మండలం, ఫిబ్రవరి 24...**



తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం తల్లంపాడు గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందచేయాలని డి పి యమ్ ఓ జిల్లా కార్యక్రమం అధికారి డాక్టర్ శ్రీనివాసలు తెలిపారు.ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భవతులకు వైద్య పరీక్షలు చేయించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయం వారిగా వైద్య సిబ్బందితో సమీక్షించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు అని చెప్పారు.ఈ కార్యక్రమం లో యస్ఓ నాగేంద్ర కుమార్, డీపీవో ప్రకాష్ తోగరాముడి పీహెచ్ సి డాక్టర్ తరుణ్ సాయికుమార్,డాక్టర్ నవీన సూపర్వైజర్ నరేష్, జనార్ధనయ్య విజయమ్మ, ఏ యన్ యమ్ రాజకుమారి, కామేశ్వరి, రమాదేవి మరియు ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోండి

**స్వర్ణ సాగరం -తొట్టంబేడు,**



తొట్టంబేడు మండల పరిధిలోని చియ్యవరం, పెద్దకనపర్తి, కాసరం రైతు సేవా కేంద్రాలను రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ విషయమై శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, శ్రీ.ఈ.రమేష్ రెడ్డి గారు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించారు ఈ సందర్భంగా ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ ఫోన్ తీసుకుని రైతు సేవాకేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ నందు రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 5751 మంది రైతులు పీఎం కిసాన్ లబ్దిదారులు ఉండగా ఇప్పటివరకు 2100 మంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకోవడం జరిగినది.. మిగిలిన రైతు సోదరులు తప్పనిసరిగా ఈ నెల 28 వ తేదీ లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.. రైతులకు పీఎం కిసాన్, పంటల బీమా, పంట నష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు వంటి సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా ఈ రైతు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి శ్రీ.టి. సూర్య ప్రకాష్ రెడ్డి గారు, తొట్టంబేడు మండల వ్యవసాయాధికారి శ్రీ. యన్. సురేంద్ర రెడ్డి గారు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొనడం జరిగినది..

## గ్రామస్థుల నిర్లక్ష్యం ఒక రైతు మృతి

**స్వర్ణ సాగరం ఏర్పేడు :-**



మండలంలోని రాజుపాలెం దళితవాడకు చెందిన మాదాసి గోపి కుమారుడు నడుపయ్య వయసు (45/-) రాజుల పాలెం చెరువులో వృధాగా వెళుతున్న నీళ్లను అరికట్టడానికి దిగి మృతి చెందడం జరిగింది. వివరాలికెళితే ఫిబ్రవరి 24 సోమవారం గ్రామస్తులందరూ కలిసి చెరువు నుంచి వృధాగా వెళుతున్న నీటిని అరికట్టేందుకు తూమును మూసివేయాలని పిలుపు ఇవ్వడంతో తల్లం చిన్నస్వామి అనే వ్యక్తి మృతుడు ఇంటి వద్దకు వచ్చి తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామస్తులంతా కలిసి నడిపయ్యను చారు ముడి వేసి తాడుతో నడుముకు కట్టి తూము వద్ద పైనుంచి దించడంలో వృధాగా వెళుతున్న నీటిని అరికట్టుతున్నప్పుడు ఒకసారిగా జారమూడి వలస త్రాడు తెగి నడపయ్య రిజర్వాయర్ కావడం వల్ల అధిక నీటిమట్టం కలిగి ఉండడంతో అధిక ప్రవాహంతో తూములోకి చొచ్చుట వెళ్లడం జరిగింది. దీనితో ఊపిరాడక తూములోనే చనిపోయిన నడపయ్య కొంత సమయం తర్వాత బయట కాలవలోని నీరుతో పాటు కొట్టుకో రావడం జరిగింది. నడుపయ్య మరణ వార్త విన్న కుటుంబీకులు కన్నీరు మున్నీరై విల్లపించడం జరిగింది.

## "అభివృద్ధి పథంలో వరిగొండ శక్తి మాత శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయం"



### దేవాలయ అభివృద్ధి దాత కోడూరు రాజేశ్వరి రెడ్డి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24**

నెల్లూరు జిల్లాలో ప్రముఖ శక్తి మాత ఆలయం వరిగొండలోని శ్రీ జ్వాలాముఖి దేవస్థానం భక్తులకు వీలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు దేవస్థానం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న భక్తురాలు కోడూరు రాజేశ్వరి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి తాత శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఆలయంలోని అమ్మవారి చీరలు పూజా సామాగ్రి టెంకాయల విక్రయాలకు బహిరంగ వేలం నిర్వహించారు దీని ద్వారా ఆలయానికి అమ్మవారి చీరలకు గాను 30 లక్షలు టెంకాయలు పూజా సామాగ్రికి రూ 40 లక్షలు సమకూరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరి రెడ్డి ఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయానికి మంగళ శుక్ర ఆదివారాలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకోవడం శుభపరిణామన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తో పాటు దైవభక్తి కలిగిన సేవా తత్పరులుదాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేత కోడూరు శ్రీనివాసుల రెడ్డి కర్పూరం శ్రీనివాసుల రెడ్డి అర్చకులు భక్తులు ఉన్నారు

# విద్యానికేతన్ సంస్థ జాబ్ మేళాకు అనూహ్య స్పందన.

### పాల్గొన్న ప్రముఖ కంపెనీలు...

### హర్షం వ్యక్తపరిచిన స్థానికులు..

**వి.కోట స్వర్ణ సాగరం ఫిబ్రవరి24:**

చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలోని మిట్టూరు రోడ్డులోని విద్యానికేతన్-సివిఆర్ఎం గ్రూపు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన ప్రాంగణ ఎంపికలు ఎన్నడూలేనంత స్థాయిలో విజయవంతంగా ముగిసాయి.సోమవారం ఉదయం నుంచి ప్రారంభమైన ప్రాంగణ ఎంపికలలో దేశంలోని ముప్పై కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు .ఇన్ఫోసిస్ ,టెక్ మహీంద్రా ,అపోలో ,నో బ్రోకర్ ,ఎస్ కె ఎఫ్ మాస్టర్ మైండ్స్ ,బి ఏ ఎస్, ముత్తూట్ , జి గ్రూపు, వీ కనెక్ట్, 24/7, ఆడెక్కో ,బి ఎస్ ఎస్, ఈక్వల్ హైర్, మై ర్యాంక్ , 360 వర్క్ ఫోర్స్ తదితర ఐటీ, ఐటీ ఇతర కంపెనీలు పాల్గొన్నాయి. వికోట మండల ప్రాంతాలనుంచే కాకుండా పలమనేరు ,కుప్పం నియోజకవర్గాల మండలాల నుంచి ఉద్యోగార్థులు మొత్తం 800 మంది తమ రెస్యూమ్ లతో వివిధ కంపెనీలకు హాజరయ్యారు.అన్ని రౌండ్లలో ఎంపికైన 236 మందికి ఉద్యోగ హామీ ధ్రువపత్రాలను యాజమాన్యం అందజేశారు.నో బ్రోకర్ ,24/7 , టెక్ మహీంద్రా కంపెనీ లకు మాత్రం వారం తర్వాత రెండవ రౌండ్ ఇంటర్వ్యూలు ఉంటాయని యాజమాన్యం తెలియజేశారు.యాజమాన్యం మాటాడుతూ గ్రామీణ ప్రాంతమైన వికోటలో ఇలాంటి కంపెనీల ప్రతినిధులు వచ్చి కమ్యూనికేషన్ స్కిల్స్ , తదితర అంశాలపై అభ్యర్థులకు అమూల్యమైన సూచనలు అందజేయడం హర్షదాకమని సంతోషం వ్యక్తపరిచారు. ఇదేవిధంగా ప్రతి ఆరునెలలకోసారి జాబ్ మేళాను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలుపుతూ, విద్యానికేతన్-సీవీఆర్ఎం విద్యార్థులకు ప్రాధాన్యం ఇవ్వబడునని తెలిపారు.కళాశాల యాజమాన్యం డా.దామోదర్ రెడ్డి , గణేష్ రెడ్డి, డా.సతీష్ ,పురుషోత్తం చౌదరి, హర్షవర్ధన్ ,మునిరత్నం ,పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ తుకారామ్, ప్రిన్సిపల్ యుగంధర్ రెడ్డి, అధ్యాపకులు ,విద్యార్థులు భారీ స్థాయిలో పాల్గొన్నారు. ఈ జాబ్ మేళా ఇంటర్వ్యూలు ప్లేస్మెంట్ సెల్ ప్రతినిధులు జయంతి ,వెంకటేష్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఇలాంటి సంస్థలతో పది సంవత్సరాలు ఒప్పందం చేసుకుని విద్యార్థులందరికీ అన్ని రకాల కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంపొందించేలా చర్యలు తీసుకున్నామని యాజమాన్యం తెలిపారు.



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## స్వామి వారిని దర్శించుకున్న టిటిడి బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ



**కాణిపాకం, ఫిబ్రవరి 24 స్వర్ణసాగరం**

స్వామి వారిని దర్శించుకున్న తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు సభ్యురాలు అను గోలు రంగశ్రీ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న టిటిడి బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ , కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రం అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

## స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం



విరాళం ఆలయ అధికారులకు అందజేస్తున్నదాతలు

**కాణిపాకం, ఫిబ్రవరి 24 స్వర్ణ సాగరం**

స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం – 1,00,116 రూపాయలు, (చెక్కు) దాత రామకృష్ణారావు , వారి కుటుంబ సభ్యులు బెంగళూరు వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిని కలిసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



**ఐరాల, ఫిబ్రవరి 24 స్వర్ణ సాగరం**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డొలా బాల వీరాంజనేయ స్వామి ని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. అనంతరం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పూతలపట్టు నియోజకవర్గంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు రూ. 1.35 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మురళీమోహన్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వసతి గృహాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సహకరించాలని, అదేవిధంగా పూతలపట్టు నియోజకవర్గంలో సాంఘీక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు సహాయ సహకారాలు అందించాలని మురళీమోహన్ మంత్రిని కోరారు.

# మహాశివరాత్రి మహోత్సవాలకు 25 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

## సత్యవేడు ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ

సత్యవేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24



మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని సత్యవేడు డిపో నుంచి 25 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్టు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ పేర్కొన్నారు.ఇందులో భాగంగానే ఊతుకోట నుంచి సదాశివకోనకు ఫిబ్రవరి 25వ తేదీన( రేపు) మూడు బస్సులు, 26 శివరాత్రి రోజున 9 బస్సులు,ఫిబ్రవరి 27న ఐదు బస్సులను నడుపుతున్నామ న్నారు. ఇందుకోసం ప్రయాణికులు చార్జీలకు గాను 95 రూపాయలను చెల్లించాలన్నారు.అలాగే వరద య్యాపాలెం నుంచి అవంతికోనకు ఫిబ్రవరి 25న రెండు బస్సులు,26న నాలుగు బస్సులు,27న రెండు బస్సులు నడుపుతామన్నారు.ప్రయాణికులు అవంతి కోనకు వెళ్ళడానికి 25 రూపాయలు చార్జీ చెల్లించాల్సి ఉన్నట్టు ఆయన వివరించారు.ఈ సదవకాశాన్ని శివ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులు నడపడానికి కూడా వెనుకాడేది లేదన్నారు.

# ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసిన గిరిజన నేత పొట్లూరి

నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24



నెల్లూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన బి మల్లికార్జున రెడ్డిని సోమవారం బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులు సిహెచ్ ప్రసాద్ కార్యదర్శి దాసరి శరవణ గిరిజన నాయకులు చెంచయ్య పిఓను మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో సత్కరించి అభినందించారు

# కనపర్తి రోడ్డును పరిశీలించిన జనసేన నేత బిఎస్ నాయుడు



పొదలకూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24

సర్వేపల్లి నియోజకవర్గంలోని పదులపురం కనపర్తికి వెళ్లే రోడ్డును సోమవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బి సురేష్ నాయుడు పరిశీలించారు. రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనలో పొదలకూరు మండలంలో రోడ్లు అద్వానస్థితిగా మారాయని విమర్శించారు. ఈ రోడ్డు నిర్మాణం పనులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని పోయి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు కూటమి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు సందూరి శ్రీహరి నారదాసు రవి మనోజ్ ప్రసాద్ టిడిపి పార్టీ నాయకులు జమీర్ పి రామ్ గోపాల్ మహేంద్ర శివకృష్ణ మురళి మనోజ్ మదన్ వాసు చైతన్య గోపాల్ మధు మహేష్ మాల్యాద్రి శ్రీధర్ అశోక్ రవి తదితరులు పాల్గొన్నారు

# "స్కిల్ డెవలప్మెంట్" పై 'అవగాహన సదస్సులు: నిర్వహించాలి

## నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కు పోట్లూరు విజ్ఞప్తి



నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24

గిరిజన యువతి యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సులు నిర్వహించి వారికి అన్ని విధాల సహాయ పడాలనియానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఆయన నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో నెహ్రూ యువ కేంద్రం డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ మహేందర్ రెడ్డిని కలిసి యువకేంద్రం నిర్వహిస్తున్న అవేర్నెస్ ప్రోగ్రాం పై ఆరా తీశారు.గిరిజన యువతి యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించి సహాయమందించాలని కోరారు. దీనిపై డిస్టిక్ కో ఆర్డినేటర్ మహేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మహేందర్ రెడ్డి ని కలిసిన వారిలో సిహెచ్ ప్రసాద్ దాసరి శరవణ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రికి ఉచిత బస్సులు సౌకర్యం

బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.ఫిబ్రవరి 24

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామంలో వెలసిన మొగిలీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా శివరాత్రి 26 న బుధువారం బంగారుపాళ్యం మండలం లోని టేకుమంద, కిరమంద,వేపనపల్లి,రాగిమానుపెంట,కేజీ సత్రం,తవణంపల్లి మండలం మత్యం గ్రామాలనుండి ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటలవరకు ఈశ్వర్, కళ్యాణ్ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్టు ట్రష్టు దాతలు ఈశ్వర్ నాయుడు, కళ్యాణ్ లు తెలిపారు ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు

# శివుని సేవలో వెలుగు పూలు

## జిగేల్మంటున్న కరెంటు దీప కాంతులు
## కనువిందు చేస్తున్న లేజర్ లైటింగ్
## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల్లో వెలుగుల రాజసం



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,

చీకటిని పారదోలే వెలుగులు. అజ్ఞానాంధకారాన్ని వెడలగొట్టే విజ్ఞానపు దివ్వెలు. దీపమంటే జ్ఞానం. దీపమంటే ఆధ్యాత్మిక విజ్ఞానం. అందుకే.. దీపానికి హైందవ సంప్రదాయంలో ప్రథమ స్థానం. ఏ ఉత్సవం జరిగినా వెలుగుల రాజసం ఉట్టిపడుతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో వెలుతురు పువ్వులు శ్రీకాళహస్తీశ్వరుని పాద సేవ చేసుకుంటున్నాయి. తోరణాలుగా వీధులలో వేలాడి, కటౌట్లుగా ఆకాశమెత్తు నిలిచి విద్యుత్ వెలుగులు జిగేల్మంటున్నాయి. శివుడు, పార్వతీదేవి, కాళీమాత, వినాయకుడు.. ఒకరనేమిటి సకల దేవాధిదేవతలు వెలుగుల రూపాలై కనువిందు చేస్తున్నారు. ఆలయం లోపలే కాదు అవరణ, పరిసరాలు, పట్టణమంతా విద్యుద్ధీపకాంతులే. కనులు మిరుమెట్లుగొలిపే కాంతులు. రాజగోపురం నుంచి ఆలయ పరిసరాల్లో లేజర్ కిరణాల వెలుగులు ప్రత్యేక అకర్షణగా నిలిచి కనువిందు చేస్తున్నాయి. ఇలా శ్రీకాళహస్తీశ్వరాలయం, పట్టణం వెలుతురు పువ్వులు వెదజల్లిన దివ్యధామమే విలసిల్లుతోంది. ఈ వెలుతురు పువ్వులు వెదజల్లే ఆధ్యాత్మిక కాంతులతో భక్తుల మనస్సులు ప్రశాంతమై, పవిత్రమై ప్రకాశిస్తున్నాయి. ఆ నిటలాక్షుని సేవలో తరించి పునీతమవుతున్నాయి. ఇది వరకెన్నడూ లేనివిధంగా ఈ సారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సంకల్పించారు. ప్రత్యేక అకర్షణ తీసుకురావాలనే లక్ష్యంగా చేసిన పనులతో ఇప్పుడు ఆ కరెంటు దీపాలు, దేవతా మూర్తుల వెలుగులు కనువిందు చేస్తున్నాయి. ప్రతియేటా ఈ లైటింగ్ టెండర్ల పేరుతో లక్షలాది రూపాలు ఖర్చు చేసేవారు. కానీ ఈ సారి తన స్నేహితుడైన ఏఎంఆర్ నిర్వాహకులతో ఎమ్మెల్యే సంప్రదించారు. వారి ఈ విద్యుద్దీపాలంకరణపై చర్చించారు. వారు విరాళంగా కోటి రూపాయలు ఇవ్వడంతో కరెంటు దీపాలంకరణలో నిష్ణాతులైన ముంబాయిలోని భరత్ లైటింగ్ సంస్థను సంప్రదించారు. వారి ద్వారా శాశ్వత కరెంటు దీపాలను ఏర్పాటు చేశారు. ఆలయం లోపల నుంచి బయట, పరిసరాలు, నాలుగు గోపురాల నుంచి రాజగోపురం వరకు ఇలా పట్టణమంతా విద్యుద్దీప కాంతులను నింపేశారు. పండుగంటే ఇలా ఉండాలనేట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వెలుగుల రాజసం ఉట్టిపడుతోంది.

# యుద్ధప్రతిపాదకన పనులు పూర్తి చేసి పేదవారి సొంత ఇంటి కల నిజం అయ్యేలా చూడాలి





## కాలనీ లో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి
## రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 24

రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదకన పూర్తి చేసి పేదవారి సొంత ఇంటి కల నిజం అయ్యేలా చూడాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు.సోమవారం హుజూర్ నగర్ హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ సందర్శించారు.ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి మాట్లాడుతూ 135 బ్లాక్ లలో 2160 సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగిందని ఇప్పటి వరకు 88 బ్లాక్ లలో 1408 ఇండ్లు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు.తదుపరి హౌజింగ్ కాలనీ మొత్తం తిరుగుతూ,నిర్మాణ పనులు పరిశీలించి కాలనిలో రోడ్లు,త్రాగునీరు,డ్రైనేజి, విద్యుత్ లైన్స్, ట్యాంక్స్ (ఎస్ టి పి )లాంటి మౌళిక వసతులు త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.మిగిలిన ఇండ్లు ఎక్కువ సిబ్బందిని, కూలీలను నియమించుకొని నిర్మాణాలను రెండు నెలలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విదంగా చూడాలని అధికారులను,కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ లు,హౌజింగ్ ఎస్ ఈ వెంకటదాస్ రెడ్డి,పిడి ధర్మారెడ్డి,ఎఈ సాయిరాం రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా,కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటి సిజెరియన్ ఆపరేషన్ విజయవంతం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 24





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు సమగ్ర శిశు సంక్షేమ కేంద్రంలో ఏడు రోజుల క్రితం సిజేరియన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి ఆడబిడ్డను కానుపు చేసిన హాస్పిటల్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శిరీష ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీకి చెందిన రేష్మ వారం రోజుల క్రితం డెలివరీ పెయిన్స్ తో ఆసుపత్రి కి రాగా పరీక్షలు చేసిన తరువాత బిడ్డ అడ్డంగా తిరిగి ఉందని చెప్పడంతో వారు డాక్టర్ శిరీష కు సహకరించడంతో ఆపరేషన్ చేసి తల్లి బిడ్డ సురక్షితంగా ఉన్నట్లు రేష్మ ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు తెలిపారు రేష్మ కు నార్మల్ ఆపరేషన్ కాకుండా పెద్ద ఆపరేషన్ సక్సెస్ కావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ డాక్టర్ శిరీష కు కృతజ్ఞతలు తెలియజేశారు హాస్పటల్ నందు ఆపరేషన్ థియేటర్,బ్లడ్,ఐసియూ ఫెసిలిటీ లేని కారణంగా ఇన్ని రోజులు ఆపరేషన్ చేయలేకపోయామని, తదుపరి ఇవన్నీ అందుబాటులోకి రావడంతో మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని డాక్టర్ శిరీష సూచించారు హాస్పిటల్లో పై తెలిపినవి లేని కారణంగా ఆపరేషన్ కు వచ్చేవారు భయపడి గతంలో వేరే హాస్పటల్ కు, చిత్తూరు,వేలూరు,తిరుపతి,తదితర ప్రాంతాలకు వెళ్లేవారని ఇకపై ఆ అవసరం ఉండదని ప్రతి ఒక్కరూ నిర్భయంగా వచ్చి ఆపరేషన్ చేసుకోవచ్చని హాస్పిటల్ నందు సదుపాయాలు తక్కువ ఉన్నాయని డి సి హెచ్ ఎస్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు నివేదిక ఇవ్వడంతో ఆపరేషన్ కు కావలసినటువంటి వాటిపై స్పందించి వెంటనే కలెక్టర్ సుమిత్ కుమార్ ఫండ్స్ రిలీజ్ చేయడంతో ఆపరేషన్ చేయగలిగినట్లు డాక్టర్ తెలిపారు ఈ ఆపరేషన్లే కాకుండా సర్జికల్ స్పెషాలిటీలో, జనరల్ సర్జరీకి సంబంధించి, హైడ్రాసిటీ, అపెండిక్స్, లాంటి ఆపరేషన్లు కూడా రోగులు సద్వినియోగం చేసుకోవచ్చని డాక్టర్ తెలిపారు.హాస్పిటల్ నందు ఆపరేషన్ కు వచ్చే వారికి భోజన ఏర్పాట్లు,మందులు హాస్పటల్ నందు ఇవ్వనున్నట్లు బయటకు వెళ్లి కొనుక్కోవాల్సిన అవసరం లేదని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శిరీష తెలిపారు ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి సహకరించిన తన తోటి డాక్టర్లకు,డి సి హెచ్ ఎస్, కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు డాక్టర్ శిరీష తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె శిరీష, డాక్టర్ అఖిల్, డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ షాలిని, హెడ్ నర్స్ సుమతి బాయ్, రేడియోగ్రాఫర్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహణ



స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఫ్రిబ్రవరి 24:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కమ్మనపల్లి కేజీబీవీ. మరియు మోడల్ స్కూల్ నందుసోమవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు వీక్కోల్ సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బైరెడ్డిపల్లి నందు ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ మనబడిలో చదవడం చాలా గర్వకారణం ఎందుకంటే ఇక విద్యార్థులతో ఆటో ఉపాధ్యాయులతో సంవత్సరం పాటు స్నేహపూర్వకంగా మలుచుకుంటూ విద్య కొనసాగిస్తూ కాలం గడిపాం కానీ వ వీడ్కోల్ సమావేశం అన్నది ప్రతి సంవత్సరం పాఠశాలలో జరిగే ఆనవాయితీ కానీ అలా అని ఉపాధ్యాయులను తోడు సోదరులను వదిలిపోవడం చాలా సంతోషం మరియు బాధాకరం కలుగుతూ ముందుకు సాగుతూ విద్యాభ్యాసం కొనసాగించి ఉన్నత స్థాయిలో స్థిరపడి సంతోషంగా గడపాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు అదేవిధంగా కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లల పాఠశాల వదిలిపోవడం మాకు చాలా బాధాకరం కానీ ముందుకు సాగాలంటే పాఠశాల వదిలి వెళ్లి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె అన్నారు అదేవిధంగా మన పాఠశాలలో పదో తరగతి ఇంటర్ చదువుతున్న విద్యార్థులు రానున్న పరీక్షలు గుర్తుంచుకొని ఇంతవరకు చదివినది కాకుండా ఉన్న సమయంలో ఇంకా చదువుకుంటూ మార్కులు ఎక్కువ సాధించి మన పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప బైరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్ నజీబ్ జాన్. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత మరియు ఆయా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు.

# శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ గ్రూప్ వితరణతో..

# మల్లవారిపాలెం వెస్ట్ అంగన్వాడీ కేంద్రంలో క్రీడా వసతుల ఏర్పాటు





**శ్రీసిటీ,స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24, 2025:** శ్రీసిటీ పరిధిలోని మల్లవారిపాలెం వెస్ట్ అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా అధునాతన క్రీడా వసతులను శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ గ్రూప్ (SJCG) ఏర్పాటు చేసింది. కార్పొరేట్ సామాజిక భాధ్యత కార్యక్రమాలలో భాగంగా రూ. 2.10 లక్షలు దీని కోసం ఖర్చు చేసింది. ఇందులో చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయలల, జారుడుబండ, స్వింగ్, స్లైడ్, మెర్రిగో తదితర ఆట వస్తువులను అమర్చారు. సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో SJCGప్రతినిధులు యుయిచి టోమిటా (ఐసాన్ ఆటో పార్ట్స్ ఇండియా), యుజి కొమోరి (డైకి అల్యూమినియం ఇండస్ట్రీస్), హరిహరన్ (IMOP), ఫుమిహిటో ఇటో (నిట్టన్ ఇండియా టెక్), తకాషి సగావా మరియు యోసుకే మగోషి (అల్నాక్ ఇండియా) పాల్గొని, శ్రీసిటీ డైరెక్టర్ (సి ఎస్ ఆర్) నిరీషా సన్నారెడ్డి సమక్షంలో క్రీడా వసతులను లాంఛనంగా ప్రారంభించి స్థానిక అంగన్వాడీ సిబ్బందికి అందచేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, గతంలోను శ్రీసిటీలోని పార్చున్ ప్యాకేజింగ్ పరిశ్రమ రూ. 18.5 లక్షల నిధులతో ఈ అంగన్వాడీ కేంద్రంలో అధ్వాన్న స్థితిలోని పాత అంగన్వాడీ భవనం, మరుగుదొడ్లకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తేవడంతో పాటు మరో నూతన భవనాన్ని నిర్మించారు. దీనికి కొనసాగింపుగా నేడు క్రీడా వసతుల ఏర్పాటు కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# గజ వాహనంపై శ్రీ పల్లి కొండేశ్వర స్వామి కటాక్షం

**నాగలాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24:** నాగలాపురం మండలం సురుటుపల్లి లో వైభవోపేతంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలుభక్తి శ్రద్ధలతో యాగశాల పూజలు ఉభయదారులుగా బి.మాధవిడిల్లీబాబు, బి.మునిరత్నం కుటుంబం నాగలాపురం మండలం సురుటుపల్లి లో శ్రీ సర్వమంగళ సమేత పల్లికొండేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ పల్లి కొండేశ్వర స్వామి గజ వాహనం పై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.ఏడవ రోజైన సోమవారం ఉదయం 5 గంటలకు యాగశాల పూజ,10 గంటలకు శ్రీ పార్వతీ,పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం,సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ, పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిపారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభు వెలసిన శ్రీ వాల్మీకేశ్వర స్వామికి,శ్రీ మరగదాంబిగా అమ్మవారికి, శ్రీ దాంపత్య దక్షిణామూర్తి కి,శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక ప్రత్యేక అభిషేక పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయత్రం 7 గంటలకు గజ వాహనంపై శ్రీ పరమేశ్వరుని,పల్లకి వాహనంలో శ్రీ పార్వతీ దేవిని అధీష్టించి పరిమళాలు వెదజల్లే పుష్పాలు,స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి,వివిధ రకాల హారతులు సమర్పించారు.రాత్రి 8 గంటలకు వేదమంత్రోత్సరణలు, మంగళ వాయిద్యాలు,కోలాట భజనలు భాణాసంచా శబ్దాల నడుమ గజ వాహన సేవలో స్వామి,అమ్మవారు భక్తులను కటాక్షించారు.ఈ ఊరేగింపులో భక్తులు కొబ్బరికాయలు కొట్టి,కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు.అధికార నంది వాహన సేవ ఉభయదారుగా కారణి కి చెందిన బి. మాధవిడిల్లీ బాబు,జేబిఆర్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బి.మునిరత్నం కుటుంబ సభ్యులు వ్యవహరించారు .గ్రామోత్సవంలో కోలాట భజనలు, ఆలయ మండపంలో చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తులను ఆకట్టుకంటు ంది.ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణలు, దేవతామూర్తుల విద్యుత్ కటౌట్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈఓ లత, సిబ్బంది పర్యవేక్షించారు.





# యూనియన్ బ్యాంక్ ను సందర్శించిన సీఐ

**నాగలాపురం -స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 24:**



నాగలాపురంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో ఖాతాదారులు తాకట్టు పెట్టిన బంగారు నగలను అక్కడ పనిచేసే ఉద్యోగస్తులు గోల్మాల్ చేసిన తెలిసిన విషయమే,ఈ క్రమంలో యూనియన్ బ్యాంక్ ఉన్నత అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసును నమోదు చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, నాగలాపురం సబ్ ఇన్స్పెక్టర్ సునీల్.ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేస్తూ సోమవారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాగలాపురం యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ను సందర్శించి రికార్డులను తనిఖీ చేసి,ప్రస్తుత మేనేజర్ బానావత్ నాగమునీంద్ర నాయక్ ని విచారించారు.ఈ సందర్భంగా బ్యాంకులో బంగారు గల్లంతైన ఖాతాదారుల జాబితాను 30 మంది వివరాలను వెల్లడిస్తూ ఖాతాదారులు నగలను తాకట్టు పెట్టిన స్లిప్ ల యొక్క జిరాక్స్ కాపీలను తీసుకొని రెండు రోజులలోపు సత్యవేడు సర్కిల్ ఆఫీస్ వద్దకు రావలసిందిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కోరారు.

# బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 24 :-** చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలబిసి కార్పొరేషన్ ద్వారా వివిధ కార్పోరేషన్ లకు సంబందించి స్వయం సహాయక రుణాలకు సోమవార ఇంటర్వ్యూలు జరిగాయి. బిసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ తోపాటు వివిధ కార్పొరేషన్లకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించారు. బైరెడ్డిపల్లి ఇండియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, తీర్థం, కొలమాసనపల్లె గ్రామీణ బ్యాంకుల ద్వారా వీరికి ప్రభుత్వం రుణాలు అందించనుంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, బ్యాంక్ మేనేజర్ లు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలిచెర్ల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



**కనిగిరి - ప్రతినిధి :** సియస్ పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన పోలిచెర్ల నాయబ్ రసూల్ -గౌస్ బి ద్వితీయ కుమారుడు పోలిచెర్ల ఖాజా హోసీన్ వివాహ వేడుకలో పాల్గోని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ సందర్భంగా ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కి ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువ,పూలదండతో సత్కరించిన పెండ్లి కుమారుడి అన్న సియస్ పురం మండలం సోషల్ మీడియా కో-కన్వీనర్ పోలిచెర్ల షరీఫ్.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,గ్రామ సర్పంచ్ సన్నపురెడ్డి ప్రకాష్ రెడ్డి,నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,సర్పంచ్ బొట్ల చిరంజీవి,ఎంపీటీసీ షేక్ అబ్దుల్,షైక్ మహమ్మద్ హుస్సేన్,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను,మేడిబోయిన రమణయ్య,బీరం చిన్న పుల్లారెడ్డి,మునగాల ఈశ్వరయ్య, మహిళా నాయకురాలు కుర్రాజయమ్మ,పులిమి ఆదినారాయణ,కేతనబోయిన శ్రీనివాసులు, సంగటి భాస్కర్,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పేరంశంకర్ బాబు.



**చెరుకుపల్లి ఫిబ్రవరి 24** బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలొ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన బలుసుల పాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం శంకర్ బాబు. ప్రచారంలో భాగంగా రాష్ట్ర రెవిన్యూ మరియు రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్. ఆదేశాల మేరకు. అనగాని. శివప్రసాద్ సారధ్యంలో ఫిబ్రవరి 27 న జరుగు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో.గెలిపించాలని కోరుతూ సోమవారం.చెరుకుపల్లి మండలం బలుసులపాలెం పంచాయతీలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. బలుసులపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ముఖ్య అధ్యక్షులు పేరు శంకర్ బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లాది రామకృష్ణ .ఎం ఆర్ కె మూర్తి .కాటూరి శివ. మాతయ్య. కాటూరి నరసింహారావు. ఏమని చలపతి తుళ్లూరు శరత్ బాబు. మోర్ల శ్రీనివాసరావు కామినేని కృష్ణయ్య భాగ్య రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ, ప్రతిభావంతులకు అవార్డు లు,













**గూడూరు, ఫిబ్రవరి 24,:**బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో ఘనంగా అటల్ బిహారీ వాజపేయి ప్రతిభా పురస్కారాలు ను అందచేశారు.అటల్ బిహారీ వాజపేయి ని ఆదర్శంగా తీసుకొని ముందుకున్న రావాలని పిలుపునిచ్చిన బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామాజి శ్రీనివాస్ విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ పురస్కారాలు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారం నిర్వహించడం అభినందనీయం కోట సునీల్ కుమార్.భారతదేశాన్ని అభివృద్ధి చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి యువతకు ఆదర్శం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డిభారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో స్థానిక డి ఆర్ డబ్ల్యు కళాశాలలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి ప్రతిభ పురస్కారాలు విద్యార్థులకు యువతకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస గారు మాట్లాడుతూ భారతీయ జనతా యువ వమోర్చా ఆధ్వర్యంలో విద్యార్థులలో నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు బిజెపి జిల్లా పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు ప్రతి ఒక్క విద్యార్థి యువత వాజపేయి గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు అడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు మరియు సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోటా సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ముందుకు నడిపిన మాజీ ప్రధాని వాజపేయి పేరు మీద ఇలాంటివి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులు తల్లిదండ్రులకు గురువులకు ఎప్పుడు రుణపడి ఉండాలని దేశం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు మరియు బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యువత నరేంద్ర మోడీ ఆశయాలతో దేశ అభివృద్ధిలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు పురస్కారాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు సోమశేఖర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి తేజ భరత్, బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్, బిజెపి జిల్లా కార్యదర్శి బిందు రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు బిజెపి గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పురుషోత్తమ రెడ్డి, గూడూరు పట్టణ అధ్యక్షులు బిజెపి దయాకర్ తదితర అతిథులు, బీజేవైఎం నాయకులు బిజెపి నాయకులు విద్యార్థులు యువత తదితరులు పాల్గొన్నారు

# ఆలపాటి గెలుపు కోసం కోడూరు లో జనసేన నాయకుల విస్తృత ప్రచారం



**అమరావతి, 24 పిబ్రవరి 2025 :**కృష్ణాజిల్లా కోడూరు మండల పరిధిలోని కోడూరు గ్రామంలో పట్టభద్రుల ఓటర్ల వద్ద కు జనసేన నేతలు వెళ్లి ఈనెల 27వ తేదీన జరిగే ఎన్నికలల్లో పట్టభద్రులు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.సోమవారం మండల పరిధిలోని నరసింహపురం, కోడూరు తూర్పు వైపు గల బాలభాను కళాశాల, మండల పరిషత్ కార్యాలయం, కోడూరు వన్, టూ, సచివాలయాలు, కోడూరు రెండో వార్డ్, కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న పట్టభద్రుల ఓటర్లను కలుసుకుని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత,పిట్టలంక సర్పంచి కనకాల వెంకటేశ్వరరావు, యర్రం శెట్టి దామోదర్ రావు, పూత బోయిన సీతారత్న సాయిబాబు,గుడిసేవ సూర్యనారాయణ, సిద్ధినేని అశోక్ నాయుడు, కాగిత రామారావు, బచ్చు శ్రీహరి, కోట సుబ్బారావు , అప్పికట్ల వినోదు, తోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల మరియు మండిపల్లితో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి భేటి..





**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24**

రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడుని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. మడకశిర నియోజకవర్గంలో నీటిపారుదల, తాగునీటికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. నియోజవర్గంలో పెండింగ్ లో ఉన్న పలు నీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మడకశిర నియోజకవర్గం లో అవసరమైన పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రితో చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇరువురు మంత్రులు దీనిపై సానుకూలంగా స్పందించారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమం

**ప్రేక్షకులను అలరించిన జానపద నృత్యం, భక్తి గీతాలు**

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**

సి యస్ పురం మండలం మిట్ట పాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో 67వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సందర్భముగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో కడప జిల్లా విజయదుర్గ కల్చరల్ అసోసియేషన్ వారిచే అంధుల పాటకచేరి, చందు డాన్స్ అకాడమీ ఒంగోలు వారిచే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంధుల పాటకచేరి ఘంటసాల పాడిన భక్తి పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు కూచిపూడి జానపద నృత్య ప్రదర్శనలో



వైవిధ్య భరిత జానపద కళ అందులో సంగీతము వాయిద్యము, భక్తి పాటలతో ప్రదర్శిస్తూ ప్రేక్షకులని భక్తులను ఎంతగానో అందరిని ఆకట్టుకున్నాయి సంగీత



నూతన ప్రదర్శనలతో కూచిపూడి జానపద నృత్య కళాకారులు అద్భుతముగా ప్రదర్శించిన నటన ప్రేక్షకుల్ని మైమరిపించాలి కూచిపూడి జానపద నృత్య ప్రదర్శించిన కళాకారులను శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న నారాయణ, ఈవో గిరిరాజు నరసింహ బాబు, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పలువురు అభినందించారు.

## సందాని అకాలమరణం బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**

కనిగిరి పట్టణానికి చెందిన షేక్ సందాని అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. సందాని సోమవారం గుండెపోటు తో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. ఎక్కడా కనిపించిన బాబన్న అంటూ నవ్వుతూ ఆప్యాయంగా మాట్లాడేవాడిని గుర్తు చేసుకున్నారు. టీడీపీ లో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేసారని అన్నారు. సందాని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్యార్థిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం ఆదాయం రూ.1,37,916

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**



సి యస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి దేవస్థానము నకు ఆదివారం ఆదాయం రూ. 1,37,916 లు వచ్చినట్లు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. పూజా టిక్కెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.39,500 లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ. 26,130 అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ. 31,670 ఇతర విరాళముల ద్వారా ఆదాయము రూ.40,616 అన్నదానమునకు పామూరు వాస్తవ్యులు గాజులపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు హేమేంద్ర రూ.11,001లు ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 19 వ విడత పిఎం కిసాన్ నిధులు విడుదల



**మండల వ్యవసాయాధికారి బి సంపత్ కుమార్**

**సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24**

చంద్రశేఖరపురం మండలంలోని చంద్రశేఖరపురం రైతు సేవ కేంద్రం 2 నందు పిఎం కిసాన్ లబ్ధిదారుల రైతుల తోటి మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ ఫార్మర్ రిజిస్ట్రీ క్యాంప్ నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ సోమవారం పిఎం కిసాన్ 19వ విడత లో డైరెక్ట్ గా రైతు కుటుంబానికి రూ. 2,000 చొప్పున అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పిఎం కిసాన్ వస్తా ఆగిపోయినటువంటి రైతులు ఎవరైనా ఉన్నట్లయితే ఈకేవైసీ వేశారా లేదా అనేది ఒకసారి చూసుకోవలని, ఈ కేవైసీ తో పాటు ఆధార్ నెంబర్కు అకౌంట్ నెంబర్ లింక్ అయిందా లేదా అనేది ఒకసారి వెరిఫై చేసుకోవాలని తెలిపారు. పిఎం కిసాన్ పథకం రావాలంటే ఉండవలసినటువంటి విధివిధానాలను గురించి రైతులకు అవగాహన కల్పించారు. పీఎం కిసాన్ పడేటటువంటి రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రాబోయే రోజులలో పిఎం కిసాన్ డబ్బులు పడాలంటే తప్పనిసరిగా ఈ 11 అంకెల రైతు విశిష్ట ప్రత్యేక సంఖ్య ఉంటేనే అమౌంట్ వస్తాయని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి వర్యులు పీఎం కిసాన్ విడుదల చేసినటువంటి లైవ్ ప్రోగ్రాం ని మరియు వారి సందేశాన్ని వినడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి రామ శారద, ఉద్యానవన సహాయకురాలు షేక్ పర్వీన్ బేగం మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంనకు వచ్చు భక్తులకు అన్న ప్రసాదావితరణ కార్యక్రమం

**ముస్తాబవుతున్న కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం**

**సి యస్ పురం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24:**

సి ఎస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో 67వ సప్తా హ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు శ్రీ నారాయణస్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భోజన సదుపాయం ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నారాయణ స్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రంలో గత 15 సంవత్సరాల నుండి బ్రహ్మోత్సవాలకు వచ్చు వేలాది మంది భక్తులకు మహాశివరాత్రి రోజు ఉదయం 11 గంటల నుండి రాత్రి ఒంటిగంట వరకు దాతల సహకారంతో




పదివేల మందికి భోజన సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరము కూడా మహాశివరాత్రి రోజు అనగా 26వ తేదీ వేలాది మంది వచ్చే భక్తులకు భోజన సదుపాయం కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన సత్రంలో మిగతా రోజుల్లో చుట్టుపక్కల గ్రామాల నుండి పేద కుటుంబాలు వారి పిల్లలకు పెళ్లిళ్లు అలాగే పుట్టినరోజు వేడుకలు, పంక్షన్లకు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. కావున భక్తులందరూ అన్నదాన సత్రం నకు విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.'

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అసెంబ్లీలో ప్రతిపక్ష హొదా కల్పించాలి.

**జమ్మనపల్లి నరసింహమూర్తి శ్రీ సత్య సాయి జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు**

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24**



వైయస్సార్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రతిపక్ష నాయకుడిగా ముఖ్య మంత్రి హొదాలో సుదీర్ఘ అనుభవం కలిగి నటువంటి వ్యక్తి ప్రస్తు తం11మంది ఎమ్మెల్యేలు ఉన్న ప్రజా మద్దతు 40 శాతం పైగా ఉందని ప్రజా తీర్పును గౌరవిస్తూ కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష హొదా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అనేకమైనటువంటి సమస్యలను అసెంబ్లీ వేదికగా తెలియాపరచడానికి ప్రధానంగా రైతు లఎదుర్కొంటున్నటువంటి మద్దతు ధరలు విత్తనము ఎరువులు, సూపర్ సిక్స్ హామీల అమలు అనేక మైనటువంటి రైతు, ప్రజా సమస్యలతో పాటు మహిళలకు ఎదురవుతున్నటువంటి సమస్యలు మరియు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయమై మరియు అన్ని వర్గాల సమస్యలు ప్రభుత్వంకు తెలియజేయడానికి స్పీకర్ మరియు అధికార పక్షం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రతిపక్ష హొదా ఇవ్వాలని వైయస్సార్ పార్టీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ తరపున డిమాండ్ చేస్తున్నాం.

## 26 నుండి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**అమరాపురం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24**

అమరాపురం మండల పరిధిలోని హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి మార్చి 5వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ లు తెలిపారు. ఈనెల 26న మహాశివరాత్రి , 27న భానుపల్లకి ,28న అగ్నిగుండం, మార్చి 1 సిడిమాను ఉత్సవం,2న చిన్న రథోత్సవం,3న బ్రహ్మరథోత్సవం,4న వసంతోత్సవం,5న శ్రీనివాస కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు హేమావతి గ్రామం ముస్తాబవుతోంది.బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ తరపున పారిశుద్ధ్యం మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి నరేష్ బాబు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా వాహనాల పార్కింగ్ మరియు ఇతర వసతులపై సీనియర్ నాయకులు కుమార్ స్వామి గొల్లమారనపల్లి రామచంద్రప్ప జయకుమార్ శివకుమార్, ఓంకార్ స్వామి, కృష్ణమూర్తి తిమ్మన్న, రామచంద్రప్ప తదితరులు ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక ఎస్సై ఇషాక్ బాషా బందోబస్తు పై ప్రత్యేక దృష్టి సారించారు.

## శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం - భైరవకోన



**భైరవకోనలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పరిశీలన**

**సి యస్ పురం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 24:**

సి యస్ పురం మండలంలోని ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోన లో మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లన ఈవో డి.వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు పరిశీలించారు. మహాశివరాత్రి పర్వదినం నాడు భైరవకోనకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జలపాతం వద్ద అన్నదానాలు నిర్వహించే ప్రదేశాలు క్యూ లైన్ లు త్రాగునీటి సౌకర్యం వాహనాల పార్కింగ్, పరిసరాల పరిశుభ్రత వంటి విషయాలను భైరవకోన పరిధిలోని పనులను పరిశీలించారు. భక్తులకి అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా చూసుకోవాలని ఆలయ సిబ్బందికి సూచించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొండ కింద భాగం నుండి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బందికి ఏర్పాట్లు గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వంశీకృష్ణారెడ్డి, ముప్పాల శ్యాంసుందర్ రాజు, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గుంటి మడుగు వెంకట రామరాజు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఎమ్ ఆర్ శ్రీనివాసులు, విద్యుత్ సిబ్బంది, అధికారులు, అర్చక బృందం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత గురునాథం ( గున్నా) కు నివాళు లర్పించిన డాక్టర్ కడియాల లలిత్ సాగర్





**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**

కురిచేడు మండల, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సోమవారం కురిచేడు లోని వారి నివాసం వద్దకు చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. తదుపరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని టిడిపి సీనియర్ నాయకులు, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, మాజీ పార్టీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు మస్తాన్ వలి బద్రి, వివిద హోదాల్లో ఉన్న నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ అధిక సంఖ్య లో పాల్గొని గంధం గురునాథం పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

# మాజీ కేంద్ర మంత్రి జయరాం రమేష్ కి ఘన స్వాగతం పలికిన వీ ఆర్ రావణన్





**రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**

శ్రీవారి దర్శనార్థం తిరుపతి విమానాశ్రయానికి విచ్చేసిన మాజీ కేంద్రీయ కేంద్ర మంత్రి డాక్టర్ జయరామ్ రమేష్ కు మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్ తో రేణిగుంట పట్టణ కాంగ్రెస్ నాయకులు వీఆర్ రావణన్, తిరుపతి కాంగ్రెస్ నాయకులు గోపి గౌడ్, వెంకటేష్ గౌడ్, తేజోవతి, నాగరాజు, జ్యోతి నగర్ సురేష్, ఖాదర్, రవి, కొనిశెట్టి, మామండూరు వెంకటేష్ కలిసి దుస్సాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.

# పోలిచెర్ల వారి వివాహ వేడుకలలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**

సియస్ పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన పోలిచెర్ల నాయబ్ రసూల్ గౌస్ బి ద్వితీయ కుమారుడు పోలిచెర్ల ఖాజా హుసేన్ వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆశీర్వాదించ్చారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ సన్నపురెడ్డి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సర్పంచ్ బొట్ల చిరంజీవి, ఎంపీటీసీ షేక్ అబ్దుల్, షైక్ మహమ్మద్ హుస్సేన్, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యలకు అల్పాహారం

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**



ధర్మవరం పట్టణం రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మ వరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్ర ౦మంలో కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమారు మాట్లాడుతూ మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్థంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ జయ ప్రకాష్ ఉదయ్ కుమార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**

సచివాలయ ఉద్యోగులు విధులకు డుమ్మా కొడితే సహించేది లేదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలోని ఆరవ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మూమెంట్ రిజిస్టరులను హాజరు పట్టికలను పరిశీలించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? లేదా? విధులు పట్ల అలసత్వం వహించిన వారు ఎక్కడకి వెళ్లారని విధుల్లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్ ను ప్రశ్నించారు.సచివాలయ నిర్వహణ తీరు సక్రమంగా లేకపోవడంపై ఆగ్రహ వ్యక్తం చేశారు.అనంతరం ప్రజల నుండి ఏ ఏ సమస్యలు ఎక్కువగా సచివాలయానికి వస్తున్నాయని క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకొని ప్రజల నుండి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సచివాలయంలో అందాల్సిన సేవలు ప్రజలకు మరింత విస్తృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సచివాలయానికి వచ్చే ఫిర్యాదుదారులు పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజలకు అందుబాటులో ఉండి అందించ్చాలన్నారు. విధులకు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# విభిన్న ప్రతిభావంతులకు స్థలం కేటాయించండి



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**

ధర్మవరం పట్టణము లోని శ్రీ సాయి రూరల్ విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య కు స్థలమును ప్రభుత్వం కేటాయించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో నటరాజ్, ఆర్డీవో మహేష్ కు వినతి పత్రాన్ని ఆ సమైక్య సంఘం వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా మండల సమైక్యలో 44 గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని సంఘములలో 900 మంది వికలాంగులు సభ్యులుగా ఉన్నామని తెలిపారు. మండల సమైక్య సంఘమును 2006లో అద్దె భవనంలో ఉంటున్నామని తెలిపారు. అద్దె కట్టుటకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. కావున మా కష్టాలను గుర్తించి మాకు 10 సెంట్లు స్థలాన్ని కేటాయించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాంతమ్మ, కార్యదర్శి కొండయ్య, సభ్యులు ఈశ్వరక్క లక్ష్మి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కాల భైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**



ధర్మవరం పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ వద్ద గల శ్రీ కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల, భక్తాదులు, దాతలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రఘు వారి శిష్య బృందం వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలతో పాటు గంగపూజ, యాగశాల ప్రవేశం, జలధివాసం అనుపూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణపతి, నవగ్రహ, రుద్ర ,దీక్ష, సుదర్శన హోమాలు అర్చకులు నిర్వహించారు. తదుపరి కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి దాదాపు 2000 మంది భక్తాదులు పాల్గొన్నారు. ఆళ్లగడ్డ నుండి 30,000 విలువచేసే కాలభైరవ స్వామి రాతి విగ్రహాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు భక్తాదులు, దాతలు ప్రత్యక్షంగా పరోక్షంగా రెండు లక్షల వరకు విరాళాలను అందించడం పట్ల వారు కృతజ్ఞతలను తెలియజేస్తూ, వారి పేరిటన ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఈశ్వరయ్య, గోపాల్ రెడ్డి, గుర్రం ఈశ్వరయ్య, శ్రీనివాసులు, సాంబ, చింత శ్రీనివాసులు, శివారెడ్డి, అధిక సంఖ్యలో భక్తాదులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రెండువేల కోట్లు కేటాయించాలి

## ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 24:**

రాష్ట్ర బడ్జెట్ లో చేనేతరకు రెండువేల కోట్లు కేటాయించాలని కోరుతూ ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ తదితరులు ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉందని ఈ కారణంగా చేనేత కార్మికులకు పనులు లేక చేసినఅప్పులుతీర్చలేక ఆకలి చావులకు ఆత్మహత్యలకు గురవుతున్నారు అని తెలిపారు. సహకార సంఘాలు కార్మికులకు పని చూపించలేని పరిస్థితిలోకి వెళ్లినవి ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొంటున్న చేనేత కార్మికులకు నేతన్న నేస్తం 24 వేల రూపాయల నుండి 36వేల రూపాయలు పెంచి నేతన్న నేస్తం కు కూడా రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వము ఆలోచించి రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించి, చేనేతల డిమాండ్లను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చేనేత పరిశ్రమను కాపాడాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల డిమాండ్ల వివరాలను నాయకులు తెలుపుతూ రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి 2000 కోట్ల రూపాయలునిధులు కేటాయించాలి అని సహకార సంఘాలకు రావలసిన షు మారు172 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి అని, సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి అని, సొంత మగ్గం ఉన్నవారితో పాటు ఉపవృత్తుల వారికి కూడా ఇవ్వాలి అని, చేనేత రిజర్వేషన్ యాక్ట్ ను కఠినంగా అమలు చేయాలి అని, ప్రతి జిల్లాలోనూ చేనేత పార్కులను ఏర్పాటు చేయాలి అని తెలిపారు. పండుగ సందర్భంలో ఆప్కో ద్వారా 40 శాతము రిబేటును చేనేత వస్త్రాలపై ఇవ్వాలి అని, చేనేత సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర చేనేత శాఖ మంత్రి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలతో ప్రతి మూడు మాసాలకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలోనూ కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాల తోటి ప్రతి మూడు మాసాలకు ఒకసారి చేనేత సమస్యలపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, పి. శ్రీనివాసులు, పాలగిరి శ్రీధర్, సిరివెళ్ల దేవా, సి.శ్రీనివాసులు, బాల రంగయ్య, జింక కేశవ, ద్వారక అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# ఎస్ పి బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం పాటల పోటీలు కార్యక్రమం





## స్పందన నాట్య కళా మండలి వారికి అభినందనలు తెలియజేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 24**

హుజూర్ నగర్ పట్టణంలో టౌన్ హాల్ నందు స్పందన కళామండలి వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పాటల పోటీలలో పాల్గొనుటకు గాయని,గాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి స్పందన నాట్య కళా మండలి వారికి అభినందనలు తెలియజేస్తూ కీర్తిశేషులు ఎస్ పి బాలసుబ్రమణ్యం వారు అందించిన పాటల రూపంలో ఎప్పటికీ సజీవంగానే ఉంటారు అని,అంతరించిపోతున్న కళ రంగాన్ని కాపాడ్డానికి నిరంతరం కృషి చేస్తున్న స్పందన నాట్యమండలి అధ్యక్షుడు కొట్టు బాబుకి,ప్రధాన కార్యదర్శి ధూళిపాల రామకృష్ణకి, ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లుకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.స్పందన నాట్య కళామండలి అధ్వర్యంలో మహా శివరాత్రి పండగ సంధర్భంగా గానగంధర్వుడు ఎస్ పి బాలసుబ్రమణ్యం జ్ఞాపకార్థం స్తానిక ప్రజాభవన్ లో నిర్వహించిన పాటలపోటీలు ఆహుతులను అలరించాయి.ఈ పోటీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కళాకారులు గాయకులు పాల్గొని తమ ప్రావీణ్యాన్ని చాటారు.నిర్వాహకులు స్పందన నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు మాట్లాడుతూ.. పాటల పోటీలలో గాయకులు 90 మంది పాల్గొన్నారని ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి కె ఎమ్ నాయుడు(వైజాగ్) రూ.10000, రెండవ బహుమతి జి రాజ్ కుమార్ (చిల కలూరిపేట) రూ.8000 మూడవ బహుమతి రాజు (తణుకు)రూ.6000 నాల్గవ బహుమతి చేబ్రోలు శ్రీనివాసచారీ (నాగర్జున సాగర్) రూ.4000 ఎమ్ మాధవీ (విజయవాడ) ఐదవ బహుమతి రూ.2000, 5 గురికి జ్యూరీ,10 మందికి కన్సోలేషన్ తోపాటు 12 ప్రత్యేక బహుమతులు విజేతలకు అందజేసినట్లు కొట్టు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన నాట్య కళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టె రామయ్య, మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పెద్దిరెడ్డి గణేష్, కీత మల్లికార్జున్,కళాకారుడు పుల్లయ్య, గోపు చలీనమ్మ ధూళిపాళ రామక్రిష్ణ ప్రసాద్,గోపనబోయిన వేంకటేశ్వర్లు, ములకలపల్లి సీతయ్య, చిమట సైదులు, రౌత్ వేంకటేశ్వర్లు, కోలశ్రీను, చిలకరాజు లింగయ్య, నలమాధ శ్రీనివాస్,యరగాని గోపాలం కళాకారులు కళాభిమానులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





# ఒక్క జామ పండుతో ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా!

మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందించే పండ్లలో జామపండ్లు ఒకటి. ఈ రుచికరమైన జామ పండ్లను మీ ఫుడ్ డైట్ లో చేర్చడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు వైద్య నిపుణులు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది మన శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఇది శరీరానికి ఉన్న రక్షణ శక్తిని పెంచుతుంది. ఆరెంజ్ లోని విటమిన్ సి కంటే జామలో నాలుగురెట్లు ఎక్కువగా ఉంటుంది. అలాగే జామ శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించే ఉత్తమమైన యాంటీఆక్సిడెంట్లలో ఒకటిగా ఉంది. జామ పండ్లలో ఉన్న ఫైబర్ మంచి జీర్ణ సంబంధ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది జీర్ణ సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అదనంగా జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది కాబట్టి ఇది రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. దీనితో పాటు ఇది షుగర్ ఉన్నవారికి మంచి పండు. జామ పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే కంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు తగ్గే సమస్యను నివారించేందుకు జామ జ్యూస్ తాగడం ఉపయోగకరంగా ఉంటుంది. జామలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జామలో ఉన్న పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. గుండెజబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రతి రోజూ ఒక జామ పండు తింటే సరిపోతుంది. ఒక జామ పండులో, ఒక అరటిపండులో సమానమైన పొటాషియం ఉంటుంది. జామలో సమృద్ధిగా ఉండే మాంగనీస్, ఆహారం నుంచి ఇతర ముఖ్యమైన పోషకాలను శరీరం బాగా గ్రహించేందుకు సహాయపడుతుంది. జామలో ఉండే మరో ముఖ్యమైన ప్రయోజనం ఫోలేట్ అనే ఖనిజం గర్భధారణకు సహాయపడుతుంది. 100 గ్రాముల జామ పండులో 68 కేలరీలు, 8.92 గ్రాముల చక్కర మాత్రమే ఉందని నిపుణులు చెబుతున్నారు. జామ పండ్లను తగిన పరిమాణంలోనే తినాలని వైద్య నిపుణులు

## బెండకాయ-నిమ్మరసంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..



బెండకాయ-నిమ్మరసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజమైన డ్రింక్. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ నియంత్రణ, టాక్సిన్ల తొలగింపు, చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటి అనేక లాభాలను అందిస్తుంది. రోజూ ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మంచిది. ఉదయాన్నే బెండకాయ-నిమ్మరసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బెండకాయలో ఉన్న ఫైబర్, నిమ్మరసంలో ఉన్న విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు కలిసి శరీరానికి సహజమైన పరిష్కారాలను అందిస్తాయి. ఇది తేలికగా తయారు చేసుకోవచ్చు. ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి బెండకాయ-నిమ్మరసం మంచి పరిష్కారంగా పని చేస్తుంది. బెండకాయలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, మల సరిణులను సులభతరం చేస్తుంది. బెండకాయలో ఉండే లేయర్ జీర్ణశక్తిని పెంచుతూ పేగుల ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. అదే విధంగా నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ జీర్ణక్రియలో ఎంజైమ్లను ఉత్తేజితం చేస్తూ శరీరానికి అవసరమైన పోషకాలను సులభంగా శోషించడానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బెండకాయ-నిమ్మరసాన్ని ఉదయాన్నే తీసుకుంటే సహజ మార్గంలో బరువు తగ్గవచ్చు. బెండకాయ తక్కువ కేలరీలతో ఉన్నా ఎక్కువ ఫైబర్‌తో ఆకలిని తగ్గిస్తుంది. దీని వల్ల మితమైన ఆహారం తీసుకోవడం, అన్‌నెసెసరీ స్నాకింగ్‌ను నివారించవచ్చు. పెక్టిన్ అనే ఫైబర్ చక్కెరను నెమ్మదిగా శోషించి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. నిమ్మరసంలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు మెటబాలిజాన్ని వేగవంతం చేసి శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ బాధితులకు బెండకాయ-నిమ్మరసం మంచి పరిష్కారం అవుతుంది. బెండకాయలోని సహజమైన పదార్థాలు ఆహారంలో చక్కెర శోషణను తగ్గించి గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే నిమ్మరసం ఇన్సులిన్ సెన్సిటివిటిని మెరుగుపరచి రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచుతుంది. శరీరంలో ఉన్న హానికరమైన పదార్థాలను కిడ్నీలు బయటకు పంపుతాయి. బెండకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కిడ్నీని రక్షిస్తాయి. నిమ్మరసం సహజమైన మూత్రవిసర్జకంగా పనిచేసి శరీరంలోకి వచ్చే రసాయనాలు, హానికర పదార్థాలను బయటకు పంపిస్తుంది. ప్రతి రోజూ ఈ డ్రింక్ తీసుకుంటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉండి డిటాక్స్ జరుగుతుంది. చర్మ కాంతి కోసం ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు అవసరం లేదు.

## జీలకర్రతో ఆ సమస్యలన్నిటికీ చిటికెలో రిలీఫ్



జీలకర్ర భారతీయ వంటశాలలలో ప్రధానమైన మసాలా దినుసు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జీలకర్రను ఎన్నో రకాల సమస్యలకు విరుగుడుగా తీసుకుంటారు. ఇనుము, మెగ్నీషియం, కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో థైమోల్, కుమినాల్డిహైడ్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. జీర్ణ సమస్యలను తగ్గించే యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా దీనిని శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. జీలకర్రపై 2023లో జరిపిన ఒక అధ్యయనంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను కనుగొన్నారు. జీలకర్ర వల్ల బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం, జీర్ణ ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణ, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలకు కూడా చెక్ పెట్టేంత అద్భుతమైన ప్రయోజనాలున్నాయని కనుగొన్నారు. జీలకర్ర గింజలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ ప్రభావాలు, క్యాన్సర్ నిరోధక లక్షణాలను అధికంగా కలిగి ఉన్నాయి. జీర్ణక్రియ, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ స్థాయిలపై ఇవి ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని తేలింది. జీలకర్రను ఆహారంలో చేర్చుకోవడం అంటే మొత్తం ఆరోగ్యాన్ని గాడిలో పెట్టుకోవడమే అని పరిశోధకులు తెలిపారు. అధ్యయనం ఫలితాలను ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించారు. వీటి నుంచి పూర్తి బెనిఫిట్స్ పొందడానికి వీటిని పచ్చివే నోటిలో వేసుకుని నమలొచ్చు. లేదా నీటిలో మరిగించుకుని కూడా తీసుకోవచ్చు. రెండి పద్ధతులు రెండు విభిన్న ప్రయోజనాలను అందిస్తాయి. జీలకర్రను నమలడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. జీర్ణక్రియను నేరుగా ప్రేరేపిస్తుంది. లాలాజలంలో విడుదలయ్యే ఎంజైమ్‌లు ఆహారాన్ని మరింత సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. కడుపు ఉబ్బరం, అజీర్ణాన్ని తగ్గిస్తాయి. జీలకర్ర నమలడం వల్ల నోటి ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. జీలకర్రలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నోటి బాక్టీరియాతో పోరాడటానికి, దుర్వాసన చిగుళ్ల ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి సహాయపడతాయి. నమలడం వల్ల చిగుళ్లలో రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది, మొత్తం నోటి ఆరోగ్యానికి ఇది తోడ్పడుతుంది. మీరు మార్నింగ్ సిక్‌నెస్‌తో ఇబ్బంది పడుతుంటే, జీలకర్ర మీకు మంచి ఔషధం. ఇందులోని సుగంధ సమ్మేళనాలు వికారం, మార్నింగ్ సిక్‌నెస్ నుండి త్వరగా ఉపశమనం కలిగిస్తాయి. వీటిని నోటితో నమలడం వల్ల కడుపు నొప్పి తగ్గుతుంది, వాంతులు నివారించబడతాయి.

# మహిళల ఆరోగ్యానికి మేలు చేసే పండ్లు


30 ఏళ్లు దాటిన మహిళలు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన పండ్లను తీసుకోవాలంటున్నారు వైద్యులు. ఈ పండ్లు తమ ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ వయస్సు పెరగడం సహజం. అయితే శరీరానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందితే వయస్సు ప్రభావం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా 30 ఏళ్లకు పైబడిన మహిళలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, బలహీనత, ఎముకల సమస్యలు, చర్మ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు. ఈ వయస్సులో ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు కొన్ని రకాల పండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోజుకు ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు అని ప్రముఖంగా చెబుతారు. యాపిల్‌లో ఉన్న పెక్టిన్ అనే పీచు పదార్థం కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక ఫైబర్ కంటెంట్ వల్ల ఆకలి వేయకుండా నియంత్రించబడుతుంది. దీనివల్ల అధిక బరువును అదుపులో ఉంచుకోవచ్చు. జామ పండు విటమిన్ జలో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పొటాషియం, పీచు పదార్థం అధికంగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాకుండా నెలసరి సమస్యల నివారణకు సహాయపడే గుణాలు కూడా జామలో ఉంటాయి. బొప్పాయిలో విటమిన్-ూ, జ, ఫోలేట్, ఇతర ఫైటో కెమికల్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులోని పపెయిన్ ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరిచి, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను నివారించేందుకు సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే బీటా కెరోటీన్ గుండె సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గించడంలో సహాయపడుతుంది. వీటిని వారానికి మూడుసార్లు తింటే ఎముకల బలహీనత తగ్గి జాయింట్ల నొప్పులు తగ్గుతాయి. షుగర్ లేకుండా చెర్రీ జ్యూస్ తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలు అందుతాయి. ఆవకాడో మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులు అధికంగా కలిగి ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. మధ్యాహ్న భోజనంలో సగం ఆవకాడో తినడం వల్ల ఆకలి నియంత్రణగా ఉండి ఎక్కువ తినకుండా ఉంటుంది. అంతేకాకుండా ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని సమతుల్యం చేసేందుకు సహాయపడుతుంది. టమాటాలు కేవలం కూరగాయలు మాత్రమే కాకుండా పండ్ల కోవలోనూ ఉంటాయి. ఇవి మహిళల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఉండే లైకోపీన్ హార్మోన్ల సమతుల్యతను కాపాడటానికి సహాయపడుతుంది. తరచుగా టమాటాలను తినే మహిళలు చర్మం మృదువుగా, ఆరోగ్యంగా ఉంటుందని పరిశోధనల్లో తేలింది.





# 'స్పిరిట్' కోసం స్టార్ డైరెక్టర్ పక్కా ప్లాన్!

ప్రభాస్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్. దాదాపు అందరూ హీరో ఒకటి తర్వాత ఒకటి అంటూ సినిమాలు చేస్తుంటే డార్లింగ్ హీరో మాత్రం ఒకేసారి రెండు మూడు మూవీస్ చేస్తున్నాడు. అయినా సరే టైమ్ సరిపోవట్లేదు. అలాంటిది ఇప్పుడు ప్రభాస్ కి డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కొన్ని స్ట్రిక్ట్ కండీషన్స్ పెట్టాడట! బాహుబలి హిట్ తర్వాత ప్రభాస్ వరస సినిమాలు చేస్తున్నాడు. అలా సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్, సలార్, కల్కి 2898 ఏడీ చిత్రాల్ని రిలీజ్ చేశాడు. దేశవ్యాప్తంగా వేలకోట్ల వసూళ్లు కొల్లగొట్టాడు. ప్రస్తుతం రాజాసాబ్, ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు చిత్రాలూ ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారు. అందుకు తగ్గట్లే షూటింగ్ జరుగుతోంది. మరోవైపు 'యానిమల్' తర్వాత డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా.. ప్రభాస్ తో 'స్పిరిట్' చేయాలి. లెక్క ప్రకారం జనవరి నుంచే షూటింగ్ ప్రారంభం కావాలి. కానీ ప్రభాస్ షూటింగ్స్ వల్ల స్పిరిట్ ఆలస్యమవుతూ వస్తోంది. అయితే ఒక్కసారి ఈ ప్రాజెక్ట్ మొదలుపెడితే మరొకటి చేయకూడదని సందీప్.. ప్రభాస్ కి చెప్పాడట. దీంతో చేతిలో ఉన్న రాజాసాబ్, ఫౌజీ చిత్రాల్ని పూర్తి చేసి.. మే నెల నుంచి ప్రభాస్ స్పిరిట్ సెట్స్ పైకి వస్తాడట. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ అంతా పూర్తయిందని.. ఒక్కసారి ప్రభాస్ వస్తే ఆపకుండా షూటింగ్ చేసి పూర్తి చేస్తారని టాక్. ఈ మూవీలో ప్రభాస్.. పోలీస్ గా కనిపించబోతున్నాడని ఇదివరకే సందీప్ చెప్పాడు.



# నాని ఇంత వయలెన్సా.. టీజర్ చూశారా?

హీరో నాని అంటే పక్కింటి కుర్రాడి తరహా పాత్రలతో బాగా ఫేమ్ తెచ్చుకున్నాడు. కానీ ఈ మధ్య కాలంలో మాస్ సినిమాలు చేస్తూ తనలో డిఫరెంట్ యాంగిల్ పరిచయం చేస్తూ వస్తున్నాడు. దసరా, సరిపోదా శనివారం చిత్రాలు.. ఆ తరహా ప్రయత్నాలే. ఇప్పుడు వాటిని మించిపోయేలా బ్రూటల్ మాస్ చూపించబోతున్నాడు. నాని ప్రస్తుతం 'హిట్ 3' చేస్తున్నాడు. ఈ ఫ్రాంచైజీలో ఇదివరకే రెండు మూవీస్ వచ్చాయి. విశ్వక్ సేన్, అడివి శేష్ హీరోలుగా నటించిన ఈ చిత్రాలు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకున్నాయి. మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కథలతో వీటిని తెరకెక్కించారు. వీటిని నిర్మించిన నాని.. మూడో భాగాన్ని నిర్మిస్తూ హీరోగా నటించాడు. ఇతడి పుట్టినరోజు సందర్భంగా ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. 'హిట్ 3' సినిమా చాలా వయలెంట్ గా ఉంటుదని నాని కొన్నాళ్ల క్రితమే చెప్పాడు. అందుకు తగ్గట్లే టీజర్ ఉంది. లాఠి పట్టుకుంటే రెచ్చిపోయే అర్జున్ సర్కార్ అనే పోలీస్ గా కనిపించాడు. వైట్ కోట్ తో ఓ వ్యక్తిని చంపే సీన్ అయితే భయం కలిగించింది. టీజరే ఇలా ఉందంటే సినిమా ఇంకెలా ఉండబోతుందో అర్థమైపోతుంది. మే 1న థియేటర్లలోకి రాబోతుంది. శైలేష్ కొలను దర్శకుడు కాగా.. మిక్కీ జే మేయర్ సంగీతమందించాడు. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్.




# హై యాక్షన్ డ్రామాగా ఆర్య 'మిస్టర్ ఎక్స్'

ప్రముఖ తమిళ నటుడు ఆర్య నటించిన భారీ యాక్షన్ మూవీ 'మిస్టర్ ఎక్స్' దేశాన్ని న్యూక్లియర్ వార్ నుండి కాపాడటం కోసం ఎవరికీ తెలియని సైనికులుగా కాపలాకాసే ఓ యాక్షన్ టీమ్ కథ ఇది. ఆర్యతో పాటు గౌతమ్ కార్తీక్ మంజు వారియర్ శరత్ కుమార్ అనఘ, అతుల్య, జయప్రకాశ్ తదితరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. 'ఎఫ్.ఐ.ఆర్.' మూవీ తర్వాత మనూ ఆనంద్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని 'లబ్బర్ పందు' మూవీ నిర్మాణ సంస్థ ప్రిన్స్ పిక్చర్స్ ప్రొడ్యూస్ చేస్తోంది. తాజాగా ఈ సినిమా తెలుగులో టీజర్ విడుదలైంది. దేశానికి సంబంధించిన రహస్యాలను కాపాడటంతో పాటు... పరాయి దేశాల నుండి పొంచి ఉన్న ముప్పును అధిగమించడం కోసం ఎక్స్- ఫోర్స్ ఏం చేసిందనే అంశం ప్రధానంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. ఈ హై యాక్షన్ డ్రామాలో కాస్తంత ఫ్యామిలీ సెంటిమెంట్ కూ చోటు ఉందని టీజర్ చూస్తే అర్థమౌతోంది. అతి త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ చెబుతున్నారు.